జాతీయ తెలుగు దినపత్రిక

NIZAMABAD EDITION

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967

నిజామాబాద్ | శుక్రవారం 9 అక్టోబర్ 2026 | సంపుటి : 16 | సంచిక : 207 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# పోటాపోటీ




## ఆర్టీసీలో నేడే గుర్తింపు ఎన్నికలు

### నిజామాబాద్ డిపో-1 వద్ద సంఘాలు ఏర్పాటు చేసిన ప్రచార ఫ్లెక్సీలు



నిజామాబాద్ నగరం : ఆర్టీసీలో గుర్తింపు సంఘం ఎన్నికలు నేడు జరగనున్నాయి. ఉమ్మడి జిల్లాలోని మొత్తం 6 డిపోలు, ప్రాంతీయ మేనేజరు కార్యాలయం పరిధిలో పనిచేసే ఉద్యోగులకు ఓటుహక్కు ఉంటుంది. వీరు రీజియన్‌లో గుర్తింపు సంఘానికి ఒకటి, రాష్ట్రస్థాయి సంఘానికి మరో ఓటు వేయనున్నారు. ప్రతి డిపోలో ఓ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుంది. అనంతరం ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి ఉంటుంది.

ప్రస్తుత ఎన్నికల్లో రెండు ప్రధాన వర్గాలు పోటాపోటీగా ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేశాయి. టీఎంయూ, ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్, ఎన్ఎంయూ కూటమి థామస్‌రెడ్డి నేతృత్వంలో బరిలో నిలిచింది. రీజియన్‌లో టీఎంయూ 'నిచ్చెన' గుర్తుతో, ఇదే వర్గంలోని ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్రస్థాయి గుర్తింపునకు పోటీ పడుతున్నాయి. మరో కూటమిలో టీబ్ల్యూయూ, ఎస్‌డబ్ల్యూ, బీకేయూలు కీలకంగా ఉండగా.. దీనికి అశ్వత్థామరెడ్డి వర్గం నేతృత్వం వహిస్తోంది. వీరు బాణం గుర్తుపై పోటీ చేసి అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. వీరికి కాంగ్రెస్ అనుబంధ ఐఎన్‌టీయూసీ మద్దతు ఇస్తోంది. దీంతో అధికార పార్టీ నాయకులు, ఎమ్మెల్యేలు కార్మిక సంఘాల నాయకులతో మంతనాలు జరిపి.. బాణం గుర్తుపై అధిక ఓట్లు పడేలా వ్యూహాలు రచించినట్లు సమాచారం. జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌తోనూ సంఘాల నాయకులు పలుమార్లు సంప్రదింపులు జరిపారు. మరోవైపు టీఎంయూ, ఈయూ, ఎన్ఎంయూలు కూటమిగా అశ్వత్థామరెడ్డి వర్గాన్ని ఎదుర్కొనేందుకు పావులు కదుపుతున్నాయి.

## ప్రజావాణి ఫిర్యాదుపై స్పందన
## వర్షపు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం



- ప్రజావాణి ఫిర్యాదుపై స్పందన
- వర్షపు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు
- చిన్నమల్లారెడ్డిలో సమస్యాత్మక ప్రాంతాల పరిశీలన..
- మూడు రోజుల్లో పనులు పూర్తి చేయాలని ఆదేశం

## చిన్నమల్లారెడ్డిలో ఫారం పాండ్ పనుల పరిశీలన



- పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలి
- చిన్నమల్లారెడ్డిలో ఫారం పాండ్ పనులను పరిశీలించిన అధికారులు
- సీఎం ప్రజావాణి దరఖాస్తుల విచారణలో భాగంగా గ్రామంలో పర్యటన

## వయోవృద్ధుల అనుభవం, జ్ఞానం సమాజానికి ఎంతో విలువైనది



కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 08(ప్రజా జ్యోతి)

వయోవృద్ధుల ఆరోగ్యం, సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలి.జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా సీనియర్ సిటిజన్స్ ఫోరమ్ ఆధ్వర్యంలో వయోవృద్ధుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరై వయోవృద్ధులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా 80 సంవత్సరాలు మరియు అంతకంటే ఎక్కువ వయస్సు కలిగిన వయోవృద్ధులను ప్రత్యేకంగా సత్కరించారు. జిల్లా కలెక్టర్ శాలువాలు కప్పి వారిని ఘనంగా సన్మానించారు. సమాజ నిర్మాణంలో వయోవృద్ధులు అందించిన సేవలు, వారి అనుభవాలు, జ్ఞానాన్ని కొనియాడారు.

# చిన్నమల్లారెడ్డిలో ఫారం పాండ్ పనుల పరిశీలన

పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలి
చిన్నమల్లారెడ్డిలో ఫారం పాండ్ పనులను పరిశీలించిన అధికారులు
సీఎం ప్రజావాణి దరఖాస్తుల విచారణలో భాగంగా గ్రామంలో పర్యటన

**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డి గ్రామంలో సీఎం ప్రజావాణి దరఖాస్తుల విచారణ నిమిత్తం జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సీఈఓమండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీఓ హెప్సీబా రాణి గురువారం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, ఉపాధి హామీ పథకం పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పర్యటనలో భాగంగా గ్రామ పరిధిలో చేపడుతున్న ఫారం పాండ్ () నిర్మాణ పనులను అధికారులు ప్రత్యేకంగా పరిశీలించారు. వ్యవసాయ రంగానికి, రైతులకు ఉపయోగకరంగా ఉండేలా ఫారం పాండ్ల నిర్మాణాలను చేపట్టాలని, వర్షపు నీటిని సద్వినియోగం చేసుకునే విధంగా పనులు ఉండాలని సూచించారు. నిర్మాణ పనుల ప్రస్తుత స్థితి, పూర్తయిన పనులు, ఇంకా కొనసాగుతున్న పనులు, పెండింగ్‌లో ఉన్న పనుల వివరాలను సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఫారం పాండ్ పనుల వద్ద క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించిన అధికారులు పనుల నాణ్యత, పనుల పురోగతి, కూలీల హాజరు తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వ నిధులు సద్వినియోగం అయ్యేలా పనులను నిబంధనల ప్రకారం చేపట్టాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. పనుల్లో ఎలాంటి జాప్యం చోటుచేసుకోకుండా నిర్ణీత సమయంలో పనులను పూర్తి చేయాలని ఆదేశించారు.

**పెండింగ్ పనులపై ప్రత్యేక దృష్టి**







గ్రామంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఇప్పటికే ప్రారంభించిన పనులను మధ్యలో నిలిపివేయకుండా అవసరమైన చర్యలు చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు నేరుగా ప్రయోజనం చేకూర్చే పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సిబ్బందికి సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తులను కేవలం కార్యాలయాల్లో పరిశీలించడం కాకుండా అవసరమైన సందర్భాల్లో క్షేత్రస్థాయికి వెళ్లి వాస్తవ పరిస్థితులను పరిశీలించి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

**రైతులకు ఉపయోగపడేలా పనులు**

ఫారం పాండ్‌ల నిర్మాణం ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసుకోవడంతో పాటు వ్యవసాయ అవసరాలకు నీటి లభ్యత మెరుగుపడే అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రకృతి వనరుల సంరక్షణకు, భూగర్భ జలాల పెంపునకు, రైతుల వ్యవసాయ అవసరాలకు ఉపయోగపడే పనులను ప్రోత్సహించాలని సూచించారు. ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనులు కూలీలకు ఉపాధి కల్పించడంతో పాటు గ్రామానికి దీర్ఘకాలికంగా ఉపయోగపడే ఆస్తులుగా మారేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

**అధికారుల సూచనలతో పనులకు వేగం**

అధికారుల క్షేత్రస్థాయి పర్యటనతో గ్రామంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై మరింత వేగం పెరగనుందని స్థానికులు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయడంతో పాటు భవిష్యత్తులో చేపట్టాల్సిన పనులపై కూడా అధికారులు దృష్టి సారించాలని గ్రామస్తులు కోరారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, ఉపాధి అవకాశాలు, వ్యవసాయానికి అనుకూలమైన అభివృద్ధి పనులు మరింతగా చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా అధికారులు గ్రామస్థులతో మాట్లాడి ప్రభుత్వ పథకాల అమలుపై వివరాలు తెలుసుకున్నారు. ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బీమాయల లక్ష్మీ రాజు, ఉప సర్పంచ్ స్వప్న లక్ష్మీనారాయణ, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేందర్, ఉపాధి హామీ పథకం ఏపీఓ, టెక్నికల్ అసిస్టెంట్ (టీఏ), ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఉపాధి హామీ కూలీలు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బహుజన రాజ్య పోరాటయోధుడు కాన్షీరామ్

అక్టోబర్ 9 కాన్షీరామ్ 20 వ వర్ధంతి
జె.జె.సి.పి. బాబూరావు రీసెర్చ్ స్కాలర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 08 (ప్రజా జ్యోతి)** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అడుగుజాడల్లో బహుజన రాజ్యాధికార సాధన ధ్యేయంగా ఉద్యమించి భారత రాజకీయాలలో బ్రాహ్మణ ఆధిపత్యాన్ని బద్దలు కొట్టిన ధీరుడు, వీరుడు, బహుజన రాజ్య పోరాటయోధుడు కాన్షీరామ్. 'ఓట్లు మావి – సీట్లు మీవా ? ఇకపై చెల్లదు ! ఇకపై చెల్లదు !' అనే నినాదంతో ఆయన ప్రజానీకాన్ని ఎంతగానో ఆకట్టుకుని దేశ రాజకీయాల్లో సరికొత్త రాజకీయ శకానికి నాంది పలికారు. 'ఒక ఓటు – ఒక నోటు' అనే సరికొత్త నినాదంతో ఆయన ప్రజా హృదయాలలో చెరగని ముద్ర వేశారు. పంజాబ్ రాష్ట్రం లోని రోపార్ జిల్లా ఖావాస్‌పూర్ గ్రామంలో సిక్కు కుటుంబంలో హరి సింగ్, బిషన్ కౌర్ అను దంపతులకు కాన్షీరామ్ 1934 మార్చి 15 నాడు జన్మించారు. ఆయన 1956 లో బి.ఎస్.సి డిగ్రీని అభ్యసించారు. కాన్షీరామ్ 1958 లో పూణె లోని రక్షణ మంత్రిత్వ శాఖ పరిధిలో ఉన్న సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిలటరీ ఎక్స్‌ప్లోజివ్స్ సంస్థలో పరిశోధన అధికారిగా నియమితులయ్యారు. బుద్ధ మరియు అంబేద్కర్ జయంతులకు ప్రభుత్వం సెలవులను రద్దు చేయడాన్ని అదే సంస్థలో నాల్గవ తరగతి ఉద్యోగిగా పనిచేస్తున్న రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన దీనాబానా అనే ఉద్యోగి నిరసించారు. తత్ఫలితంగా ఆ ఉద్యోగిని ఉద్యోగం నుండి తొలగించడాన్ని కాన్షీరామ్ తీవ్రంగా వ్యతిరేకించారు. అంతిమంగా ఆయన చేసిన చట్టబద్ధ పోరాటం వల్ల తిరిగి ఉద్యోగంలోకి తీసుకోబడ్డారు. అలాగే బుద్ధ మరియు అంబేద్కర్ జయంతులను సెలవులుగా రద్దు చేస్తూ జారీ చేసిన ఉత్తర్వును ఉపసంహరించుకున్నారు.ఆ ఘటనలు కాన్షీరామ్ జీవితాన్ని మరో మలుపు తిప్పాయి. క్రమంగా ఆయన తమ జాతి అభివృద్ధి కోసం పని చేయాలి అని బలంగా నిర్ణయించుకున్నారు. తన జాతి అభివృద్ధి కోసం పాటుపడ్డ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాల్ని సాధించేందుకు కాన్షీరామ్ కంకణబద్ధులై ఆ దిశగా తన ప్రయాణాన్ని కొనసాగించారు. ఆ క్రమంలోనే కాన్షీరామ్ 1964 లో తన ఉద్యోగానికి సైతం రాజీనామా చేశారు. 'బహుజన రాజ్య స్థాపన' లక్ష్యంగా నిర్దేశించుకుని 'బహుజన సమాజమే తన కుటుంబం' అని భావించుకొని ఆయన అవివాహితుడుగానే ఉండిపోయారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాసిన పుస్తకాలను కాన్షీరామ్ అధ్యయనం చేయడమే కాకుండా ఆయన ఆధ్వర్యంలో కొనసాగిన పోరాటాలను సునిశితంగా పరిశీలించారు. అలాగే మహాత్మా జ్యోతిరావు పూలే, ఛత్రపతి సాహు మహారాజ్, నారాయణ గురు, పెరియార్ రామస్వామి వంటి నాయకుల జీవితాలను మరియు వారు నిర్వహించిన పోరాటాలను ఆయన అధ్యయనం చేశారు. ముఖ్యంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాసిన 'కుల నిర్మూలన' పుస్తకం ఆయనను ఎంతగానో ప్రభావితం చేసింది.ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ వర్గాలను బహుజన సమూహంగా మారిస్తే అధికారం చేజిక్కించుకోడం సాధ్యమవుతుంది అని అవగతం చేసుకున్న కాన్షీరామ్ ఆ దిశగా తన ప్రయాణాన్ని కొనసాగించారు. క్రమంగా ఆయన అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని బహుజన ప్రజానీకంలోకి విస్తృతంగా తీసుకువెళ్లారు. ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసి, మైనారిటీ ఉద్యోగులను ఏకం చేశారు. బోధించు, పోరాడు, సమీకరించు అనే నినాదంతో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ వర్గాల ఉద్యోగుల సంఘాన్ని కాన్షీరామ్ 1971 లో స్థాపించి యువతను, ఉద్యోగులను చైతన్యపరిచి దోపిడి నుండి, వేధింపుల నుండి మరియు కుల వివక్షత నుండి విముక్తి గావించే దిశగా ఉద్యమించారు. అదేవిధంగా బహుజన కులాల ఐక్యతకు పెద్దపీట వేస్తూనే 'విద్యావంతులై లబ్ధి పొందిన ఉద్యోగులు సమయం, సంపాదన మరియు ప్రతిభలో కొంత భాగాన్ని తిరిగి సమాజానికి అందివ్వడం మూలంగా వ్యవస్థను మార్చవచ్చు అనే ఉద్దేశ్యంతో కాన్షీరామ్ 1978 డిసెంబర్ 6 నాడు 'బామ్ సెఫ్'(వెనుకబడిన కులాల, మైనారిటీ ఉద్యోగుల సమాఖ్య) ను స్థాపించారు.రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ( ఆర్.పి.ఐ) లో కాన్షీరామ్ పనిచేసిననూ ఆ పార్టీలో పొడచూపిన విబేధాల కారణంగా ఆయన ఆ పార్టీ నుండి బయటకు వచ్చారు. బహుజనులను రాజకీయ పోరాటాలలో భాగం చేసేందుకు గాను కాన్షీరామ్ 1981 డిసెంబర్ 6 నాడు దళితా సోషిత్ సమాజ్ సంఘర్షణ సమితి ( డి.ఎస్.ఎస్.ఎస్ ) ను స్థాపించారు. ఆయన కశ్మీరు నుండి కన్యాకుమారి వరకు 'సైకిల్ ర్యాలీ' నిర్వహించి ప్రజలలోకి 'సామాజిక పరివర్తన' దిశగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను తీసుకెళ్లారు. 1982 లో జరిగిన హర్యానా, ఢిల్లీ, పంజాబ్ మరియు జమ్మూకశ్మీర్ ఎన్నికలలో దళిత్ సోషిత్ సమాజ్ సంఘర్షణ సమితి పాల్గొని నాలుగవ స్థానాన్ని సాధించింది. ఆ క్రమంలోనే కాన్షీరామ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా 1984 ఏప్రిల్ 14 నాడు బహుజన సమాజ్ పార్టీ ( బి.ఎస్.పి) ని స్థాపించారు. 'తరచూ ఎన్నికలు రావాలి అని, తద్వారా ఆయా ఎన్నికల్లో తమ ఓట్ల శాతం, సీట్ల శాతం లను మెరుగుపరచుకునే అవకాశాలు మెరుగ్గా ఉంటాయి' అని బి.ఎస్.పి ఒక విధానంగా రూపొందించుకుంది. క్రమంగా





భారతీయ జనతా పార్టీ మద్దతుతో కుమారి మాయావతి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించి దేశంలో 'తొలి దళిత మహిళా ముఖ్యమంత్రి' పీఠాన్ని అధిష్టించి నవచరిత్రని సృష్టించారు. ఆ రకంగా దేశంలోని అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి కుమారి మాయావతిని ముఖ్యమంత్రిగా తీర్చిదిద్దిన ఘనత కాన్షీరామ్‌కి దక్కింది. బహుజన సమాజ్ పార్టీ 1996 నాటికి 'జాతీయ పార్టీ'గా గుర్తింపు పొందడం వెనకాల కాన్షీరామ్ నిర్విరామ కృషి ఉంది. 2003 లో పక్షవాతానికి గురైన కాన్షీరామ్ క్రమంగా ప్రజా జీవితం నుండి తప్పుకుని బి.ఎస్.పి బాధ్యతలను కుమారి మాయావతికి అప్పగించారు. ఒకే ఒకసారి 2007 నాటి అసెంబ్లీ ఎన్నికలలో మాత్రమే పూర్తిస్థాయి మెజారిటీని సాధించిన బి.ఎస్.పి ఆ తర్వాతి కాలంలో వెనకబడిపోయింది. నేడు కాన్షీరామ్ కృషి వలన కులగణన, రిజర్వేషన్ల పెంపు తదితర సామాజిక న్యాయం వంటి డిమాండ్స్ ప్రబలంగా ముందుకు వస్తున్నాయి. 'విప్లవం అంటే కేవలం సంక్షేమ పథకాల కోసం ఉద్యమాలు చేయడం కాదు. బహుజనుల రాజ్యాధికారం సిద్ధించి అగ్ర కులాల వారు మాకు న్యాయం కావాలి అని రోడ్ల మీదకు రావడమే నిజమైన విప్లవం' అని కాన్షీరామ్ సరికొత్తగా నిర్వచించారు. అంతిమంగా అట్టడుగు వర్గాల విముక్తికి ఉద్యమాలు సాగించిన మహాత్మా జ్యోతిరావు పూలే, ఛత్రపతి సాహు మహారాజ్, నారాయణ గురు, పెరియార్ రామస్వామి, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ల సరసన కాన్షీరామ్ నిలిచారు. అంబేద్కరిజాన్ని ఆయుధంగా మలచుకుని బహుజన రాజ్యాధికార సాధన కోసం అవిశ్రాంతంగా ఉద్యమించిన కాన్షీరామ్ 2006 అక్టోబర్ 9 నాడు మరణించారు. ఆయన మరణించిననూ బహుజన బతుకుల్లో వెలుగులు ప్రకాశింపజేస్తూనే ఉన్నారు.

# వయోవృద్ధులకు ఉచిత నేత్ర పరీక్షలు నిర్వహణ

కంటి ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలి.
జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 08 (ప్రజా జ్యోతి)** 27వ ప్రపంచ దృష్టి దినోత్సవం--2026 సందర్భంగా గురువారం కామారెడ్డి ప్రభుత్వ వృద్ధాశ్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నేత్ర పరీక్షా కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం వృద్ధాశ్రమాన్ని పరిశీలించిన కలెక్టర్, ప్రాంగణంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో వృద్ధాశ్రమంలోని వయోవృద్ధులకు ఆటో రిఫ్రాక్టోమీటర్ ద్వారా కంటి పరీక్షలు నిర్వహించారు. కంటిశుక్లం గుర్తింపుతో పాటు దృష్టి లోపాలను నిర్ధారించేందుకు రిఫ్రాక్షన్ పరీక్షలు చేపట్టారు. కంటిశుక్లం ఉన్నవారిని గుర్తించి, ఉచిత కంటిశుక్లం శస్త్రచికిత్స కార్యక్రమం కింద ఐఓఎల్ శస్త్రచికిత్స కోసం బోధన్‌లోని లయన్స్ ఐ హాస్పిటల్‌కు తరలించారు. ఈ సందర్భంగా జిల్లా





కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, వయోవృద్ధుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ముఖ్యంగా వయస్సు పెరిగే కొద్దీ కంటి సమస్యలు వచ్చే అవకాశం ఉన్నందున, ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా నేత్ర పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కంటిశుక్లం వంటి సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స పొందితే దృష్టిని మెరుగుపరు చుకోవచ్చన్నారు. వయోవృద్ధులకు అవసరమైన వైద్య సేవలు అందుబాటులో ఉండేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్ వై గిరి,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. వెంకట్, జిల్లా సంక్షేమ అధికారి వెంకటేష్, వృద్ధాశ్రమ సిబ్బంది, వైద్యాధికారి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లింగంపేటలో కాంగ్రెస్ నాయకులు ధర్నా



**ప్రజా జ్యోతి లింగంపేట్ అక్టోబర్ 8** రాహుల్ గాంధీ అక్రమ అరెస్టును నిరసిస్తూ గురువారం లింగంపేట అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ శ్రేణులు ధర్నా నిర్వహించాయి కాంగ్రెస్ అధిష్టానం ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పిలుపుమేరకు మండల అధ్యక్షుడు సాయిరాం యాదవ్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని సర్పంచులు, పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బతుకమ్మ సంబరాలకు చెరువు ముస్తాబు



**ప్రజా జ్యోతి లింగంపేట్ అక్టోబర్ 8** లింగంపేట మండల కేంద్రంలోని బానాపూర్ గ్రామం బతుకమ్మ సంబరాలకు ముస్తాబయింది, స్థానిక చెరువు కట్టపై విద్యుత్ స్తంభాలకు త్రివర్ణ శోభిత రంగురంగుల విద్యుత్ దీపాలు, ఎల్ఈడి లైట్లతో ప్రత్యేకంగా అలంకరించారు రాత్రి వేళల్లో విద్యుత్ వెలుగులతో చెరువు కట్ట పరిసరాలు దేదీప్యమానంగా కనిపిస్తున్నాయి, పండుగ సందర్భంగా గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా ఈ విద్యుత్ దీపాలు నిలుస్తున్నాయి.

## మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదగాలి



**ప్రజా జ్యోతి, లింగంపేట్ అక్టోబర్ 8** లింగంపేట మండలం బోనాల గ్రామంలో గురువారం గ్రామ సమైక్య సమావేశం నిర్వహించారు కమ్యూనిటీ కోఆర్డినేటర్ రమేష్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించేలా ముందుకు సాగాలని సూచించారు, అనంతరం పంచ సూత్రాలపై అవగాహన కల్పించారు ప్రతినెల పొదుపు, అప్పు వాయిదాలను క్రమం తప్పకుండా చెల్లించాలని తెలిపారు, ఈ సమావేశంలో వివోఏలు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు

## ఘనంగా బతుకమ్మ సంబరాలు



**సదాశివనగర్, అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి)** సుధాశివనగర్ మండలం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల మర్కల్ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శోభారాణి. ఒక ప్రకటనలో తెలిపారు.కళాశాలలో విద్యార్థులు అధ్యాపక బృందం కలిసి తెలంగాణ సంప్రదాయలు ప్రతిబింబించేలా తీరొక్క పువ్వులతో బతుకమ్మ ను అలంకరించి ఆటపాటలతో విద్యార్థులు ఉపాధ్యాయులు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. వైస్ ప్రిన్సిపల్ కృష్ణవేణి. కల్చరల్ ఆక్టివిటీ వనజ.నవనీత. అధ్యాపక బంధం వ్యాయామ ఉపాధ్యాయురాలు. ఈ ఉత్సవాల్లో విద్యార్థిని విద్యార్థులు పాల్గొని బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.

## బిచ్కుంద మున్సిపాలిటీలో నూతన బార్ ఏర్పాటు

దరఖాస్తుల ఆహ్వానం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 08 (ప్రజా జ్యోతి)** బిచ్కుంద ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మున్సిపాలిటీలో నూతనంగా బార్ ఏర్పాటు చేసేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అబ్కారీ అధికారి బి. ముకుంద రెడ్డి తెలిపారు.నూతన బార్ ఏర్పాటుకు సంబంధించి జిల్లా అబ్కారీ కార్యాలయంలో ఇప్పటివరకు 13 దరఖాస్తులు అందినట్లు ఆయన తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన వారు నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుదారులు ఫారం-1 ద్వారా రూ.1 లక్షను డిమాండ్ డ్రాఫ్ట్ లేదా చలాన్ రూపంలో చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. దరఖాస్తుతో పాటు మూడు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు, ఆధార్ కార్డు, పాన్ కార్డు జిరాక్స్ ప్రతులను జత చేయాలని సూచించారు. దరఖాస్తులను అక్టోబర్ 12వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు జిల్లా అబ్కారీ కార్యాలయంలోని కార్యాలయ పనివేళల్లో సమర్పించవచ్చని తెలిపారు. ఎంపికైన బార్‌కు సంబంధించి సంవత్సరానికి రూ.30 లక్షల ఎక్సైజ్ పన్నును ప్రభుత్వానికి నిబంధనల ప్రకారం విడతల వారీగా చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. బార్ కేటాయింపు ప్రక్రియను అక్టోబర్ 16వ తేదీన ఉదయం 11.00 గంటలకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో లక్కీ డ్రా పద్ధతిలో పారదర్శకంగా నిర్వహించనున్నట్లు జిల్లా అబ్కారీ అధికారి తెలిపారు.అర్హత, ఆసక్తి కలిగిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నిర్ణీత గడువులోగా దరఖాస్తులు సమర్పించాలని కోరారు.

# వయోవృద్ధుల అనుభవం, జ్ఞానం సమాజానికి ఎంతో విలువైనది




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 08(ప్రజా జ్యోతి)** వయోవృద్ధుల ఆరోగ్యం, సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలి.జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా సీనియర్ సిటిజన్స్ ఫోరమ్ ఆధ్వర్యంలో వయోవృద్ధుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరై వయోవృద్ధులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా 80 సంవత్సరాలు మరియు అంతకంటే ఎక్కువ వయస్సు కలిగిన వయోవృద్ధులను ప్రత్యేకంగా సత్కరించారు. జిల్లా కలెక్టర్ శాలువాలు కప్పి వారిని ఘనంగా సన్మానించారు. సమాజ నిర్మాణంలో వయోవృద్ధులు అందించిన సేవలు, వారి అనుభవాలు, జ్ఞానాన్ని కొనియాడారు. వయోవృద్ధులకు గౌరవం, ఆప్యాయత కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, వయోవృద్ధులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ప్రతిరోజూ క్రమం తప్పకుండా నడక, యోగా, తగిన వ్యాయామాలు చేయాలని సూచించారు. వయస్సు పెరిగే కొద్దీ ఆరోగ్యంపై మరింత శ్రద్ధ వహిస్తూ సమతుల్య ఆహారం తీసుకోవాలని, వైద్యుల సూచనలను పాటించాలని తెలిపారు.

శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతతకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వయోవృద్ధుల అనుభవం, జ్ఞానం సమాజానికి ఎంతో విలువైనదని, వారి సూచనలు యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు. వయోవృద్ధుల సంక్షేమం, ఆరోగ్యం, భద్రతతో పాటు వారు గౌరవ ప్రదమైన జీవితం గడిపేలా అవసరమైన సహకారం అందించాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకునేలా వారికి అవసరమైన అవగాహన కల్పించాలని అధికారులను సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, మున్సిపల్ వైస్ చైర్మన్ గోదావరి, పున్న రాజేశ్వర్, రాజన్న, జిల్లా సంక్షేమ అధికారి వెంకటేష్, జిల్లా సీనియర్ సిటిజన్స్ ఫోరమ్ ప్రతినిధులు, వయోవృద్ధులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో వయోవృద్ధులు ఉత్సాహంగా పాల్గొని తమ



అనుభవాలను పంచుకున్నారు. వయోవృద్ధుల పట్ల సమాజంలో గౌరవం, ఆప్యాయత, బాధ్యత మరింత పెంపొందించాల్సిన అవసరం ఉందని కార్యక్రమంలో పాల్గొన్న వారు పేర్కొన్నారు. వయోవృద్ధుల సేవలను గుర్తించి, వారిని సత్కరించి నిర్వహించిన ఈ కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

# నాన్‌వెజ్ వ్యర్థాల సేకరణ టెండర్ షా ఎంటర్‌ప్రైజెస్‌కు




**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి)**దకామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో చికెన్, మటన్, చేపల దుకాణాల నుంచి వెలువడే నాన్‌వెజ్ వ్యర్థాలను సేకరించేందుకు మున్సిపల్ అధికారులు నిర్వహించిన టెండర్ ప్రక్రియ గురువారం పారదర్శకంగా కొనసాగింది. పట్టణంలోని వివిధ ప్రాంతాలకు చెందిన సంస్థల నుంచి మొత్తం 9 టెండర్లు దాఖలు కాగా, మున్సిపల్ కమిషనర్ పర్వతాలు, టెండర్ నిర్వాహకుల సమక్షంలో టెండర్ బిడ్లను తెరిచారు. టెండర్ ప్రక్రియలో పాల్గొన్న 9 సంస్థల్లో ఇద్దరు ప్రతినిధులు గైర్హాజరయ్యారు. అలాగే కనకదుర్గ ఎంటర్‌ప్రైజెస్ సంస్థ డీడీ సమర్పించకపోవడంతో నిబంధనల ప్రకారం ఆ సంస్థ టెండర్‌ను తిరస్కరించారు. మిగిలిన 8 సంస్థల టెండర్ బిడ్లను అధికారులు తెరిచి పరిశీలించారు. టెండర్‌లో అత్యధిక మొత్తాన్ని హైదరాబాద్‌కు చెందిన షా ఎంటర్‌ప్రైజెస్ సంస్థ కోట్ చేసింది. ఆ సంస్థ రూ.2 లక్షల 34 వేల మొత్తాన్ని టెండర్‌గా దాఖలు చేయడంతో నాన్‌వెజ్ వ్యర్థాల సేకరణ టెండర్‌ను దక్కించుకుంది. ఇతర సంస్థలు దాఖలు చేసిన టెండర్ మొత్తాలు పరిశీలిస్తే.. మైనే ఫుడ్ అండ్ సీడ్స్ రూ.1.85 లక్షలు, ఆజాల్ ట్రేడర్స్ రూ.1.65 లక్షలు, మహబూబా ఎంటర్‌ప్రైజెస్ రూ.1.80 లక్షలు, తాజ్ ఎంటర్‌ప్రైజెస్ రూ.1.72 లక్షలు, ఎస్‌కేపీ ట్రేడర్స్ రూ.1.55 లక్షలు, మనం ఎంటర్‌ప్రైజెస్ రూ.1.80 లక్షలు చొప్పున టెండర్లు దాఖలు చేసినట్లు అధికారులు తెలిపారు.

**నిబంధనలకు అనుగుణంగా వ్యర్థాల సేకరణ**

ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ పర్వతాలు మాట్లాడుతూ టెండర్ ప్రక్రియను మున్సిపల్ నిబంధనలకు అనుగుణంగా, పూర్తి పారదర్శకతతో నిర్వహించినట్లు తెలిపారు. టెండర్ దక్కించుకున్న సంస్థ కామారెడ్డి పట్టణంలోని చికెన్, మటన్, ఫిష్ దుకాణాల నుంచి వెలువడే వ్యర్థాలను నిర్ణీత విధానంలో సేకరించాలని సూచించారు. వ్యర్థాలను రోడ్లపై, కాలువల్లో, బహిరంగ ప్రదేశాల్లో పడవేయకుండా మున్సిపల్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. నాన్‌వెజ్ వ్యర్థాలను సక్రమంగా సేకరించడం ద్వారా పట్టణంలో పారిశుద్ధ్య సమస్యలు తగ్గడంతో పాటు దుర్వాసన, దోమలు, ఈగల బెడదను నియంత్రించేందుకు అవకాశం ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. వ్యర్థాల సేకరణలో నిర్లక్ష్యం వహిస్తే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**పారదర్శకంగా టెండర్ ప్రక్రియ**

టెండర్ బిడ్లను అధికారులు సంస్థల ప్రతినిధుల సమక్షంలో తెరిచి, వారు దాఖలు చేసిన మొత్తాలను నమోదు చేశారు. నిబంధనలకు అనుగుణంగా డాక్యుమెంట్లు, డీడీలను పరిశీలించిన అనంతరం అర్హత కలిగిన సంస్థల బిడ్లను పరిగణనలోకి తీసుకున్నారు. అత్యధిక మొత్తాన్ని కోట్ చేసిన హైదరాబాద్‌కు చెందిన షా ఎంటర్‌ప్రైజెస్‌కు టెండర్ దక్కినట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈ హన్మంత్‌రావు, టీపీఓ వినీత్తో పాటు టెండర్ ప్రక్రియకు సంబంధించిన అధికారులు, సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి యోగా పోటీలకు కామారెడ్డి నుంచి క్రీడాకారులు

**నిజామాబాద్ జిల్లా తరఫున 70వ ఎస్ జి ఎఫ్ ఇంటర్ డిస్ట్రిక్ట్ యోగా పోటీల్లో పాల్గొననున్న బాలబాలికలు**

**ఈ నెల 11న ఉదయం 7 గంటలకు కామారెడ్డి బస్టాండ్‌కు హాజరుకావాలని సూచన**

**కామారెడ్డి, టౌన్ అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి)** నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల నుంచి ఎంపికైన అండర్-17 బాలబాలికల యోగా క్రీడాకారులు నిజామాబాద్ జిల్లా తరఫున ప్రతిష్ఠాత్మకమైన 70వ ఎస్ జి ఎఫ్ ఇంటర్ డిస్ట్రిక్ట్ యోగా అండర్-17 పోటీల్లో పాల్గొననున్నారు. సిద్ధిపేటలోని టిటిసి భవన్‌లో నిర్వహించనున్న ఈ పోటీలకు క్రీడాకారులు సన్నద్ధమవుతున్నారు. ఈ మేరకు ఎంపికైన క్రీడాకారులకు ఎస్ జి ఎఫ్ అధికారులు పలు సూచనలు చేశారు.ఈ నెల 11వ తేదీన ఉదయం 7 గంటలకు కామారెడ్డి బస్టాండ్‌కు ఎంపికైన బాలబాలికలు తప్పనిసరిగా హాజరు కావాలని ఎస్ జి ఎఫ్ కామారెడ్డి కార్యదర్శి ఈ. శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల నుంచి ఎంపికైన క్రీడాకారులు అక్కడి నుంచి సిద్ధిపేటకు బయలుదేరి, టిటిసి భవన్‌లో జరిగే 70వ ఎస్ జి ఎఫ్ ఇంటర్ డిస్ట్రిక్ట్ యోగా అండర్-17 టోర్నమెంట్‌లో నిజామాబాద్ జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నారు.

**పూర్తి క్రీడా సామగ్రితో రావాలి**

పోటీలకు ఎంపికైన ప్రతి క్రీడాకారుడు తప్పనిసరిగా నాలుగు సెట్ల పూర్తి చేసిన ఎలిజిబిలిటీ ఫారాలను వెంట తీసుకురావాలని అధికారులు సూచించారు. అలాగే పోటీలకు అవసరమైన పూర్తి స్పోర్ట్స్ గేర్‌ను కూడా తమ వెంట తీసుకురావాలని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా క్రీడాకారులు ముందుగానే తమకు అవసరమైన పత్రాలు, క్రీడా సామగ్రిని సిద్ధం చేసుకోవాలని సూచించారు.

**బాలికలు ఆధార్ ఒరిజినల్ తప్పనిసరిగా తీసుకురావాలి**

యోగా పోటీల్లో పాల్గొనే బాలికా క్రీడాకారులు తప్పనిసరిగా ఒరిజినల్ ఆధార్ కార్డును తమ వెంట తీసుకురావాలని ఎస్ జి ఎఫ్ అధికారులు స్పష్టం చేశారు. పోటీల సందర్భంగా గుర్తింపు, అర్హత నిర్ధారణకు అవసరమైన పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.

**క్రీడాకారులకు ఎస్ జి ఎఫ్ కార్యదర్శి సూచనలు**

జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి ఇంటర్ డిస్ట్రిక్ట్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని ఎస్ జి ఎఫ్ కార్యదర్శి ఈ. శ్రీధర్ ఆకాంక్షించారు. క్రమశిక్షణతో పోటీల్లో పాల్గొని నిజామాబాద్ జిల్లా పేరు నిలబెట్టాలని కోరారు. ప్రయాణ సమయంలోనూ, పోటీ వేదిక వద్దనూ అధికారులు, కోచ్‌లు, పీడీల సూచనలు పాటించాలని తెలిపారు.ఎంపికైన క్రీడాకారులు 11వ తేదీ ఉదయం 7 గంటలకే కామారెడ్డి బస్టాండ్‌కు చేరుకోవాలని, ఆలస్యం చేయకుండా నిర్దేశిత సమయానికి హాజరు కావాలని ఎస్ జి ఎఫ్ అధికారులు మరోసారి స్పష్టం చేశారు.మరిన్ని వివరాల కోసం గౌమతి పీడీ -- 9553620131, ఎస్ జి ఎఫ్ కామారెడ్డి కార్యదర్శి ఈ. శ్రీధర్ -- 9440004112 నంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు.

# అక్రమ నాటుసారా తయారీపై ఎక్సైజ్ శాఖ ఉక్కుపాదం




**ఎక్సైజ్ సూపరింటెండెంట్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 08(ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలో గురువారంఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పోశెట్టి ఆధ్వర్యంలో ఎక్సైజ్ ఎస్ఐ శ్రీనివాస్, సిబ్బంది మరియు సంబంధిత అధికారులు పలు ప్రాంతాల్లో ప్రత్యేక దాడులు, తనిఖీలు నిర్వహించారు.కామారెడ్డి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని కన్నాపూర్ తండా, దుబ్బ తండా, స్కూల్ తండా, జగదాంబ తండా, బట్టు తండా తదితర ప్రాంతాల్లో నిర్వహించిన తనిఖీల్లో కన్నెగూడెం తండా శివారులో అక్రమంగా నిల్వ ఉంచిన 40 లీటర్ల బెల్లం పానకం తయారీకి వినియోగించే ఎఫ్‌జే వాష్‌ను గుర్తించి, అక్కడికక్కడే ధ్వంసం చేశారు. ఈ ఘటనకు సంబంధించి రెండు కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు.అదేవిధంగా, పరిధిలోని కల్లు దుకాణాలను తనిఖీ చేసి, నాణ్యతా పరీక్షల నిమిత్తం కల్లు నమూనాలను సేకరించారు.అడ్లూర్ టీసీఎస్ డిపో, దేవునిపల్లి టీఎఫ్‌టీ దుకాణం నంబర్--4, అన్నారం టీఎఫ్‌టీ దుకాణం నంబర్--1 వద్ద కల్లు నమూనాలను సేకరించినట్లు అధికారులు తెలిపారు.అక్రమ నాటుసారా తయారీ, నిల్వ, విక్రయాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, జిల్లాలో అక్రమ మద్యం కార్యకలాపాలపై నిరంతరం నిఘా కొనసాగిస్తూ ప్రత్యేక తనిఖీలు, దాడులు నిర్వహిస్తామని ఎక్సైజ్ అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది మోయిన్, కానిస్టేబుల్ లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఓటు హక్కును హరించేందుకే కేంద్రం కుట్ర



**సీఈసీని పదవి నుంచి తొలగించాలి.. బీర్కూర్‌లో కాంగ్రెస్ ధర్నా**

**బీర్కూర్, అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి)**:దేశ ప్రజల ఓటు హక్కును హరించేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని బీర్కూర్ మండల కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఇండియా కూటమి నాయకుల అరెస్టులను నిరసిస్తూ గురువారం బీర్కూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌పై పార్లమెంటులో అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టి, ఆయనను పదవి నుంచి తొలగించాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా "బీజేపీ డౌన్ డౌన్.. సీఈసీ రాజీనామా చేయాలి" అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ రఘు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయిని శంకర్ మాట్లాడుతూ.. దేశంలో ఓటు హక్కు కలిగిన వారిని, ఓటు హక్కు లేని వారిగా విభజించే ప్రయత్నాలు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. ప్రతి పౌరుడి ఓటు హక్కును కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైందని, దానిని బలహీనపరిచే ఏ చర్యనైనా కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు. ప్రజల ఓటు హక్కు, రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని నాయకులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రఘు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయిని శంకర్, నాయకులు ఎం. విటల్, ఆవారి గంగారం, ఇ. శంకర్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఏకరూప దుస్తుల పంపిణీ



**సర్పంచ్ డోకి లచ్చయ్య**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని ఈసన్నపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో గురువారం గ్రామ సర్పంచ్ చేతుల మీదుగా ప్రభుత్వం అందించే దుస్తులను పాఠశాల పిల్లలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పిల్లలు చక్కగా చదువుకొని ఉన్నత చదువులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని అదేవిధంగా ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని చిన్నారులతో తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో కల్లు లొల్లి.. దుకాణాలకు తాళాలు

ధర పెంపుపై గ్రామస్థుల ఆగ్రహం..

పాత ధరకే విక్రయించాలని డిమాండ్

**బీర్కూర్, అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి):** కామారెడ్డి జిల్లా ఉమ్మడి బీర్కూర్ మండలంలోని పలు గ్రామాల్లో కల్లు ధర పెంపు వ్యవహారం వివాదంగా మారుతోంది. కల్లు ధరలను వ్యాపారులు ఒక్కసారిగా పెంచడంతో గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఆయా గ్రామాల్లో కల్లు దుకాణాలను మూసివేయించి తాళాలు వేస్తూ నిరసన వ్యక్తం చేస్తున్న ఘటనలు వరుసగా చోటుచేసుకుంటున్నాయి. తాజాగా నస్రుల్లాబాద్ మండలం మిర్జాపూర్‌లో గ్రామస్థులు కల్లు దుకాణానికి తాళం వేసి నిరసన తెలిపారు. అదేవిధంగా బీర్కూర్ మండలంలోని కిష్టాపూర్, వీరాపూర్ గ్రామాల్లోనూ కల్లు ధర పెంపుపై గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో ఉమ్మడి బీర్కూర్ ప్రాంతంలోని పలు గ్రామాల్లో ప్రస్తుతం కల్లు ధరల వ్యవహారం చర్చనీయాంశంగా మారింది.

**ధర పెంచడమే ప్రధాన కారణం..!**

కల్లు ధరను ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా ఒక్కసారిగా పెంచడంపై గ్రామస్థులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు రూ.10కు విక్రయించిన కల్లు సీసాను రూ.15కు పెంచడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ధర పెంపును వ్యతిరేకిస్తూ గ్రామస్థులు ఏకమై కల్లు దుకాణాలను మూసివేయించి తాళాలు వేస్తున్నారు. పాత ధరకే కల్లు విక్రయించాలని డిమాండ్ చేస్తున్నారు.

**కల్తీ కల్లుపైనా ఆరోపణలు**



ధర పెంపుతో పాటు కొన్ని గ్రామాల్లో కల్తీ కల్లు విక్రయాలు జరుగుతున్నాయనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. దీంతో అధికారులు ఆయా గ్రామాల్లో కల్లు దుకాణాలను తనిఖీ చేసి, కల్లు నాణ్యతను పరిశీలించాలని గ్రామస్థులు కోరుతున్నారు. సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి చర్యలు తీసుకుంటే అసలు విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. కల్లు ధరల పెంపు, నాణ్యతపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో అధికారులు స్పందించి సమస్యకు పరిష్కారం చూపాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# ప్రజావాణి ఫిర్యాదుపై స్పందన

# వర్షపు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

ప్రజావాణి ఫిర్యాదుపై స్పందన

**వర్షపు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు**

**చిన్నమల్లారెడ్డిలో సమస్యాత్మక ప్రాంతాల పరిశీలన..**

**మూడు రోజుల్లో పనులు పూర్తి చేయాలని ఆదేశం**

**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డి గ్రామంలో వర్షపు నీరు సక్రమంగా బయటకు వెళ్లకపోవడంతో ఏర్పడుతున్న సమస్యకు పరిష్కారం చూపేందుకు గ్రామపంచాయతీ అధికారులు చర్యలు చేపట్టారు. గ్రామంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసిన ప్రతిసారీ నీరు నిలిచిపోవడం, కాలువల ద్వారా నీరు సాఫీగా వెళ్లకపోవడం వల్ల స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో గ్రామానికి చెందిన మోదం నర్సింలు, తండ్రి నారాయణ ప్రజావాణి కార్యక్రమం ద్వారా అధికారులకు ఫిర్యాదు చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించే ఉద్దేశంతో సమర్పించిన ఈ పిటిషన్‌పై అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి సమస్య పరిష్కారానికి చర్యలు ప్రారంభించారు.

**ప్రజావాణి పిటిషన్‌పై అధికారుల స్పందన**

చిన్నమల్లారెడ్డి గ్రామంలో వర్షపు నీరు నిల్వ ఉండటంతో ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులపై అందిన ఫిర్యాదును అధికారులు పరిశీలించారు. ప్రజావాణి ద్వారా అందిన పిటిషన్‌ను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి చందర్ నాయక్ సమస్యను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామపంచాయతీ సర్పంచ్‌తో భీమయ్యలా లక్ష్మి తో పాటు ఫిర్యాదుదారుడిని పిలిపించి సమస్యకు సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకున్నారు.

అనంతరం ఫిర్యాదుదారుడు, గ్రామ సర్పంచ్, భీమయ్య లక్ష్మి రాజు గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి వర్షపు నీరు నిలిచే ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఏయే ప్రాంతాల్లో నీరు నిలుస్తోంది, నీరు బయటకు వెళ్లేందుకు ఉన్న మార్గాలు ఎక్కడెక్కడ అడ్డంకులకు గురవుతున్నాయి, కాలువల పరిస్థితి ఎలా ఉంది అనే అంశాలను పరిశీలించి, సమస్యకు తక్షణ పరిష్కారం చూపేందుకు అవసరమైన చర్యలను గుర్తించారు.

**నీరు నిల్వ ఉండకుండా లెవెలింగ్ పనులు**

గ్రామంలోని కొన్ని ప్రాంతాల్లో భూమి ఎత్తుపల్లాల కారణంగా వర్షపు నీరు ఒకే చోట నిలిచిపోయే అవకాశం ఉన్నట్లు గుర్తించారు. అలాంటి ప్రాంతాల్లో అవసరమైన చోట మట్టి, గ్రావెల్‌ను పోసి స్థలాన్ని లెవెల్ చేయాలని నిర్ణయించారు. భూమిని సమతలంగా మార్చడం ద్వారా వర్షపు నీరు ఒకచోట నిల్వ ఉండకుండా సమీపంలోని నీటి ప్రవాహ మార్గాల్లోకి వెళ్లేలా చర్యలు చేపట్టాలని గ్రామపంచాయతీ సిబ్బందికి ఆదేశించారు. అలాగే ఇప్పటికే ఉన్న నీటి కాలువలు, డ్రైనేజీ మార్గాల్లో అవసరమైన చోట మరమ్మతులు చేపట్టాలని



సూచించారు. వర్షపు నీరు వెళ్లే మార్గాల్లో మట్టి, ఇతర వ్యర్థాలు లేదా నిర్మాణాల కారణంగా ఏర్పడిన అడ్డంకులను తొలగించి నీరు సాఫీగా ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

మూసివేసిన కాలువల వద్ద ప్రత్యామ్నాయ మార్గాలు

గ్రామంలోని కొన్ని ప్రాంతాల్లో వర్షపు నీరు వెళ్లే కాలువలను పూర్తిగా మూసివేసే విధంగా నిర్మాణాలు చేపట్టినట్లు పరిశీలనలో గుర్తించారు. వర్షాలు సాధారణంగా ఉన్న సమయంలో పెద్దగా సమస్య కనిపించకపోయినా, భారీ వర్షాలు కురిసినప్పుడు నీటి ప్రవాహం పెరిగి ఆయా ప్రాంతాల్లో నీరు నిలిచే అవకాశం ఉందని అధికారులు గుర్తించారు.

దీంతో నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకం లేకుండా అవసరమైన చోట చిన్న నీటి మార్గాలు, కిటికీల వంటి ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. వర్షపు నీరు అధికంగా వచ్చిన సమయంలో కూడా నీరు నిలిచిపోకుండా సాఫీగా బయటకు వెళ్లే విధంగా తగిన చర్యలు చేపట్టాలని గ్రామపంచాయతీ సిబ్బందికి సూచించారు.

**మూడు రోజుల్లో పనులు పూర్తి చేయాలి**

ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదును పెండింగ్‌లో ఉంచకుండా సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులు నిర్ణయించారు. ఇందుకు సంబంధించిన మరమ్మతులు, లెవెలింగ్, మట్టి--గ్రావెల్ పనులు, నీటి ప్రవాహ మార్గాల ఏర్పాటు తదితర పనులను మూడు రోజుల్లోగా పూర్తి చేయాలని గ్రామపంచాయతీ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

వర్షపు నీరు నిల్వ ఉండటం వల్ల ప్రజలకు భవిష్యత్తులో కూడా ఇబ్బందులు తలెత్తకుండా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే విధంగా పనులు చేపట్టాలని సూచించారు. కేవలం వర్షం వచ్చినప్పుడు నీటిని తొలగించడం కాకుండా, నీరు నిలిచే కారణాలను గుర్తించి వాటిని తొలగించేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.

**ఫిర్యాదుదారుడితో కలిసి క్షేత్రస్థాయి పరిశీలన**

ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన ముదం నర్సింలును కూడా అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది కలిసి సమస్యాత్మక ప్రాంతాల పరిశీలనలో భాగస్వామ్యం చేశారు. సమస్య ఏ ప్రాంతంలో ఎక్కువగా ఉంది, ఎక్కడి నుంచి వర్షపు నీరు వస్తోంది, ఏ మార్గం ద్వారా నీరు బయటకు వెళ్లాలి అనే అంశాలను ఫిర్యాదుదారుడి నుంచి తెలుసుకున్నారు.



స్థానికంగా సమస్యపై అవగాహన ఉన్న గ్రామస్తుల సూచనలను కూడా పరిగణనలోకి తీసుకొని అవసరమైన పనులను గుర్తించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని, వారి సమక్షంలోనే పరిష్కార చర్యలు చేపట్టడం వల్ల పనులు మరింత సమర్థవంతంగా జరిగే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు.

**గ్రామపంచాయతీకి సహకరిస్తానన్న ఫిర్యాదుదారుడు**

తన ఫిర్యాదుపై అధికారులు స్పందించి సమస్యాత్మక ప్రాంతాలను పరిశీలించి పరిష్కార చర్యలు చేపట్టడంపై ఫిర్యాదుదారుడు నర్సింలు సంతృప్తి వ్యక్తం చేశారు. వర్షపు నీటి సమస్య పరిష్కారం కోసం గ్రామపంచాయతీ చేపట్టే పనులకు తాను కూడా సహకరిస్తానని తెలిపారు. గ్రామ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నీటి ప్రవాహ మార్గాలను సక్రమంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాల్సిన అవసరం ఉందన్నారు.

**ప్రజావాణి ద్వారా సమస్యకు పరిష్కారం**

ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను కేవలం స్వీకరించడమే కాకుండా వాటిపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి పరిష్కార చర్యలు చేపట్టాలనే ఉద్దేశంతో అధికారులు ముందుకు సాగుతున్నారు. చిన్నమల్లారెడ్డి గ్రామంలో వర్షపు నీటి సమస్యపై అందిన ఫిర్యాదుపై అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి, అవసరమైన పనులను గుర్తించడం ఇందుకు ఉదాహరణగా నిలిచింది. మూడు రోజుల్లో పనులు పూర్తయితే వర్షాలు కురిసిన సమయంలో ఆయా ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండే సమస్య గణనీయంగా తగ్గే అవకాశం ఉంది. గ్రామంలో వర్షపు నీటి పారుదల వ్యవస్థను మెరుగుపరిచేందుకు అవసరమైన చోట మరమ్మతులు, లెవెలింగ్ పనులు, నీటి ప్రవాహ మార్గాల ఏర్పాటు వంటి చర్యలను నిర్దేశించిన గడువులో పూర్తి చేయాలని గ్రామపంచాయతీ సిబ్బందికి అధికారులు సూచించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదును సంబంధిత అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టడంతో చిన్నమల్లారెడ్డి గ్రామ ప్రజలకు వర్షపు నీటి సమస్య నుంచి ఉపశమనం లభించే అవకాశం ఉంది

# 2030 నాటికి టీబీ రహిత భారత్ లక్ష్యం

లింగయ్యపల్లికి టీబీ రహిత గ్రామంగా గుర్తింపు

సర్పంచ్‌కు సర్టిఫికెట్ అందజేసిన కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి)**ం2030 నాటికి దేశాన్ని క్షయ వ్యాధి (టీబీ) రహితంగా మార్చే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న టీబీ ముక్త్ భారత్ కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సూచించారు. క్షయ వ్యాధి నిర్మూలనకు వైద్య సిబ్బంది, అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. కామారెడ్డి మండలం లింగయ్యపల్లి గ్రామాన్ని టీబీ రహిత గ్రామంగా గుర్తించిన సందర్భంగా గురువారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ గ్రామ సర్పంచ్ రాజయ్యకు సర్టిఫికెట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజయ్య, ఉప సర్పంచ్ శిరీష, గ్రామపంచాయతీ కార్యదర్శి నవనీత కామారెడ్డి మండల అధికారులు, జిల్లా అధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలు, వార్డులు, మండలాల స్థాయిలో టీబీపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, ఆకలి తగ్గడం, బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలని ప్రజలకు సూచించారు. టీబీ అనుమానితులను ముందుగానే



గుర్తించి పరీక్షలు నిర్వహించడం ద్వారా వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చన్నారు. జిల్లాలో ప్రస్తుతం 832 టీబీ కేసులు ఉన్నాయని, బాధితులకు వైద్య సిబ్బంది క్రమం తప్పకుండా మందులు అందిస్తూ ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. నిక్షయ్ పోషణ్ యోజన ద్వారా టీబీ బాధితులకు పోషణ భత్యం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. బాధితులను దూరంగా ఉంచకుండా వారికి మానసికంగా, సామాజికంగా సహకారం అందించాలని సూచించారు. గ్రామస్థాయిలో సర్పంచ్‌లు, పంచాయతీ అధికారులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి టీబీ నిర్మూలనకు కృషి చేయాలని కలెక్టర్ కోరారు. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మీడియా సహకారం తీసుకోవాలని సూచించారు. లింగయ్యపల్లి టీబీ రహిత గ్రామంగా గుర్తింపు పొందడం అభినందనీయమని, ఇదే స్ఫూర్తితో జిల్లాలోని అన్ని గ్రామాలను టీబీ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని ఆయన అన్నారు.

# పాఠశాల విద్యార్థులకు మెటీరియల్ పంపిణి



సర్పంచ్ మనిషా రామస్వామి

**కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి)** మద్దికుంట గ్రామంలో ఉన్నత పాఠశాలలో స్కూల్ పిల్లలకి షూస్ పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా ప్రైమరీ స్కూల్లో షూస్ సాక్షులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ మనీషా రామస్వామి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. హై స్కూల్ హెడ్మాస్టర్ దొంతుల శ్రీనివాస్, ఉపాధ్యాయులు ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ రాజన్న, ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# బీర్కూర్ తహసిల్దార్ కార్యాలయంలో ఆర్‌డీఓ ఆకస్మిక తనిఖీ.. రికార్డుల పరిశీలన



**బీర్కూర్, అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి):**బీర్కూర్ మండల తహసిల్దార్ కార్యాలయాన్ని బాన్సువాడ ఆర్‌డీఓ రవీందర్ రెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని వివిధ విభాగాలను పరిశీలించి, రెవెన్యూ రికార్డులను తనిఖీ చేశారు. కార్యాలయంలో అందుతున్న సేవలు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తున్న రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించిన ఆర్‌డీఓ.. భూ సంబంధిత దరఖాస్తులు, ధరణి/భూ రికార్డులు, వివిధ ధ్రువపత్రాల జారీ తదితర అంశాలపై సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు రెవెన్యూ సేవలు త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే కార్యాలయానికి వచ్చే ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేలా అధికారులు, సిబ్బంది బాధ్యతతో పనిచేయాలని ఆర్‌డీఓ సూచించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, నిబంధనల ప్రకారం త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు.

ప్రభుత్వ భూములు, పట్టా భూములు, భూ రికార్డులకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. కార్యాలయ పరిధిలో రెవెన్యూ వ్యవహారాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఈ ఆకస్మిక తనిఖీలో తహసిల్దార్ సవాయిసింగ్‌తో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్రీయ పోషణ మాసోత్సవాలు: ఆడపిల్లల సంరక్షణ మన అందరి బాధ్యత

**మద్నూర్, అక్టోబర్ 08:(ప్రజా జ్యోతి )** మద్నూర్ ప్రాజెక్టు పరిధిలోని మద్నూర్ మండల కేంద్రంలో గల రైతు వేదిక భవనంలో మండల స్థాయి పోషణ మాసోత్సవాలు, బేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, అంగన్వాడీ టీచర్లు మరియు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

**అంగన్వాడీల బలోపేతమే లక్ష్యం: సీడీపీఓ కళావతి**

ఈ సందర్భంగా మద్నూర్ ఐసిడిఎస్ సీడీపీఓ (జుక్కూ) కళావతి గారు మాట్లాడుతూ.. ఈ ఏడాది పోషణ మాసం యొక్క ముఖ్య థీమ్ "మనం అంగన్వాడి - మన బాధ్యత" అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి కృషి చేయాలని కోరారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, సున్నా నుండి మూడు సంవత్సరాల లోపు పిల్లల ఆరోగ్య విషయాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ముఖ్యంగా శిశువు జన్మించిన వెంటనే అందించే తల్లిపాల ప్రాముఖ్యతను మరియు ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే పట్టించాల్సిన ఆవశ్యకతను ఆమె తల్లులకు సుదీర్ఘంగా వివరించారు.

**బేబీ కిట్ల పంపిణీ చేసిన తహసీల్దార్ ముజీబ్**

అనంతరం మద్నూర్ తహసీల్దార్ (ఎమ్మార్వో) ముజీబ్ గారు మాట్లాడుతూ.. సమాజంలో ఆడపిల్లల రక్షణ, వారి విద్య ఎంతో కీలకమని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకం 'బేటి బచావో బేటి పడావో' కింద 0 నుండి 6 నెలల లోపు వయసున్న ఆడపిల్లలకు ప్రత్యేకంగా రూపొందించిన "బేబీ కిట్లను" ఆయన లబ్ధిదారులైన తల్లులకు అందజేశారు. ఆడపిల్లలను సమానత్వంతో పెంచి, వారిని ఉన్నత చదువులు చదివించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

**పెద్ద సంఖ్యలో హాజరైన లబ్ధిదారులు**

ఈ విజయవంతమైన కార్యక్రమంలో మద్నూర్ మండల సూపర్వైజర్ దేవకర్ణ, బ్లాక్ కోఆర్డినేటర్ బాలకృష్ణ, మద్నూర్ మరియు డోంగ్లి మండలాలకు చెందిన అంగన్వాడీ టీచర్లు, సూపర్వైజర్లు పాల్గొన్నారు. అలాగే మద్నూర్ గ్రామానికి చెందిన గర్భిణీలు, బాలింతలు, 0 నుండి 6 సంవత్సరాల పిల్లల తల్లులు, చిన్నారూ పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.



# గర్గుల్‌లో మహిళా సంఘం నెలవారీ సమావేశం

మహిళా సంఘాల బలోపేతానికి సమష్టి కృషి

సంస్థాగత నిర్మాణం, బ్యాంకు లింకేజీ, శ్రీనిధి రుణాలపై అవగాహన





**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలో గ్రామ మహిళా సంఘం ఆధ్వర్యంలో ప్రతినెల నిర్వహించే నెలవారీ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. మహిళా సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ సమావేశంలో సంఘాల అభివృద్ధి, సభ్యులకు అందుతున్న రుణ సదుపాయాలు, ఆర్థిక స్వావలంబనకు చేపట్టాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమానికి సీసీ గంగారెడ్డి హాజరై మహిళా సంఘాల సభ్యులతో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా సంస్థాగత నిర్మాణం, బ్యాంకు లింకేజీ, శ్రీనిధి రుణాలు, ఫామ్ మరియు నాన్‌ఫామ్ కార్యకలాపాలు, వ్యక్తిగత రుణాలు తదితర అంశాలపై సభ్యులకు వివరించారు. మహిళలు సంఘాల ద్వారా అందుబాటులో ఉన్న ఆర్థిక అవకాశాలను సద్వినియోగం చేసుకుని కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకోవాలని సూచించారు. అలాగే గ్రామంలోని మహిళలు వివిధ ఉపాధి, స్వయం ఉపాధి కార్యక్రమాల ద్వారా ఆదాయాన్ని పెంచుకునే విధానాలపై చర్చించారు. బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలు పొందడం, వాటిని సక్రమంగా వినియోగించి ఆదాయ వనరులను అభివృద్ధి చేసుకోవడం, తీసుకున్న రుణాలను నిర్ణీత సమయంలో తిరిగి చెల్లించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.

మహిళా సంఘాల సభ్యులకు స్కూల్ యూనిఫార్మ్స్, ఇన్సూరెన్స్ తదితర అంశాలపై కూడా సమావేశంలో చర్చ జరిగింది. సభ్యులకు అందుతున్న పథకాలు, సదుపాయాలను ప్రతి ఒక్కరూ తెలుసుకుని వాటిని అవసరానికి అనుగుణంగా వినియోగించుకోవాలని సూచించారు. మహిళా సంఘాల ద్వారా గ్రామీణ మహిళలకు ఆర్థికంగా చేయూత అందించడంతో పాటు వారిలో పొదుపు, ఆర్థిక క్రమశిక్షణ, స్వయం ఉపాధి అవకాశాలపై అవగాహన పెంపొందించడమే లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. ప్రతి నెలా సమావేశాలను నిర్వహిస్తూ సంఘాల పనితీరును సమీక్షించడంతో పాటు సభ్యుల సమస్యలను తెలుసుకుని పరిష్కార మార్గాలను చూపుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో గ్రామ మహిళా సంఘం సభ్యులు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బ్యాడ్మింటన్ పోటీలకు ఏఈఓ శ్రీనివాస్ రెడ్డి ఎంపిక



**కామారెడ్డి, రూరల్ అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి పట్టణానికి చెందిన వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) శ్రీనివాస్ రెడ్డి జాతీయ స్థాయి సర్వీసెస్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికయ్యారు. హైదరాబాద్‌లో బుధవారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి సర్వీసెస్ బ్యాడ్మింటన్ పోటీల్లో ఆయన అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించారు.

రాష్ట్ర స్థాయి సర్వీసెస్ బ్యాడ్మింటన్ పోటీల్లో తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు. హోరాహోరీగా సాగిన పోటీల్లో శ్రీనివాస్ రెడ్డి తన క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ ప్రత్యర్థులపై ప్రతిభ కనబరిచారు. పట్టుదల, క్రమశిక్షణతో ఆటను కొనసాగిస్తూ మెరుగైన ప్రదర్శన చేయడంతో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వ్యవసాయ శాఖలో విధులు నిర్వహిస్తూ మరోవైపు బ్యాడ్మింటన్‌పై ఆసక్తితో నిరంతరం సాధన చేస్తున్న శ్రీనివాస్ రెడ్డి జాతీయ స్థాయికి ఎంపిక కావడం పట్ల సహచర ఉద్యోగులు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు విధులతో పాటు క్రీడల్లోనూ రాణించవచ్చని ఆయన ఎంపిక మరోసారి నిరూపించిందని పలువురు పేర్కొన్నారు. జాతీయ స్థాయి సర్వీసెస్ బ్యాడ్మింటన్ పోటీల్లో తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించి సత్తా చాటేందుకు శ్రీనివాస్ రెడ్డి సిద్ధమవుతున్నారు. ఆయన జాతీయ స్థాయిలోనూ ప్రతిభ కనబరిచి రాష్ట్రానికి, కామారెడ్డి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సహచర ఉద్యోగులు, క్రీడాభిమానులు ఆకాంక్షించారు

## జల ఫిష్ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ వార్షిక సర్వసభ్య సమావేశం



**ఇందల్వాయి, అక్టోబర్ 08,(ప్రజా జ్యోతి ):** ఇందల్వాయి మండల కేంద్రంలోని శ్రీ సాయిబాబా ఆలయ ప్రాంగణంలో జల ఫిష్ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ వార్షిక సర్వసభ్య సమావేశం సంస్థ అధ్యక్షుడు పిప్పరి హనుమంతు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్డీసీసీబీ బ్యాంక్ మేనేజర్ జ్యోతి రెడ్డి, నాబార్డ్ సంస్థ డైరెక్టర్ విమల, మరియు ఫిషరీస్ ఫీల్డ్ ఆఫీసర్ నరేందర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సమావేశంలో భాగంగా సంస్థ సీఈఓ నరసయ్య వార్షిక జమ-ఖర్చుల వివరాలను మరియు ఆర్థిక లావాదేవీలను సభ్యులకు వివరించారు.

**ఆర్గనైజేషన్ చైర్మన్ పిప్పరి హనుమంతు:**

సంస్థలో ఇప్పటివరకు 320 మంది మత్స్య కార్మికులు సభ్యత్వం (మెంబర్‌షిప్) తీసుకున్నారని తెలిపారు. నాబార్డ్ సహకారంతో నడుస్తున్న ఈ సంస్థ ద్వారా చేపల పెంపకంతో పాటు ఎండు చేపలు, రొయ్యల విక్రయాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. గతంలో 200 మంది మహిళా కార్మికులకు శిక్షణ ఇచ్చి, సర్టిఫికెట్లు అందజేసినట్లు గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో సభ్యుల సంఖ్యను 750కి పెంచడమే లక్ష్యమని, సభ్యుల ద్వారా ?15 లక్షల షేర్ క్యాపిటల్ జమ అయితే, నాబార్డ్ సంస్థ మరో ?15 లక్షల ఆర్థిక సహాయం అందిస్తుందని తెలిపారు. ఈ నిధులతో మత్స్యకారులు వివిధ వ్యాపారాలు విస్తరించుకోవచ్చని, మండలంలోని మత్స్యకార్మికులందరూ ఇందులో సభ్యత్వం తీసుకోవాలని కోరారు.

**నాబార్డ్ డైరెక్టర్ విమల:**

ఇందల్వాయి మండలంలోని మత్స్యకార్మికులకు ఉపాధి కల్పించడంతో పాటు ఆర్థిక స్వావలంబన చేకూర్చడమే నాబార్డ్ ముఖ్య లక్ష్యమని చెప్పారు. గ్రామీణ స్థాయిలో మత్స్యకారుల అభివృద్ధికి, వ్యాపార విస్తరణకు నాబార్డ్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్డీసీసీబీ డైరెక్టర్ ఆనంద్, అకౌంటెంట్ కుమారస్వామి, సంస్థ సీఈఓ నరసయ్య, బోర్డు డైరెక్టర్లు, వివిధ గ్రామాల నుండి వచ్చిన మత్స్య కార్మికులు మరియు ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీపీఎం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా




**నిజామాబాద్ ప్రతినిధి, అకోట్బబర్ 8( ప్రజాజ్యతి) :** నాగారం ప్రాంతవాసులకు దొడ్డి కొమురయ్య నగర్, విష్ణు నగర్ బహుజన కాలనీ, అసద్ బాబానగర్ ఏరియాలలో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న నిరుపేదలకు ఫారెస్ట్ ఆఫీసర్లు గత రెండు మూడు రోజులుగా నోటీసులు ఇచ్చి ఏడు రోజుల్లో గా ఖాళీ చేయకపోతే గుడిసెలు తొలగిస్తామని ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేయడాన్ని నిరసిస్తూ గురువారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు, నగర కార్యదర్శి బి.సుజాతలు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలకు పైగా గుడిసెలు వేసుకుని నివసిస్తున్నటువంటి నిరుపేదలని నోటీసులు ఇచ్చి ఖాళీ చేయడం తీవ్ర మనోవేదనకు గురి చేస్తుందన్నారు. ఇప్పటికే సిసి రోడ్లు, కరెంటు స్తంభాలు, మీటర్లు, మంచినీటి కలెక్షన్లు, మురికి కాలువలు ఇలా అనేక నిర్మాణాలు జరిగినప్పటికీ ఇప్పుడు ఫారెస్ట్ ఏరియా అని ప్రజలను మనోవేదనకు గురి చేస్తున్నారని అన్నారు. ఫారెస్ట్ ఆఫీసర్స్ ఇచ్చిన నోటీసులు వెనక్కి తీసుకొని ప్రజల మనోవేదనకు పరిష్కార మార్గం చూపాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకి ఇచ్చిన హామీలను అమలు చేయాలని, గుడిసెలు వేసుకొని నివసిస్తున్న ప్రతి ఒక్కరికి ఇంటి పట్టాలు ఇస్తామని, ఇందిరమ్మ ఇల్లు నిర్మించే ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని, ఇచ్చిన హామీలను అమలు చేయాలని, బలవంతంగా ఇల్లు తొలగించి నిరుపేదలను ఇబ్బంది పెట్టే పరిస్థితి వస్తే సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, ఈ పోరాటాల్లో జరగబోయే పరిణామాలకి పూర్తి బాధ్యత ప్రభుత్వానిదేనని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సభ్యులు రజియా మాజిత, యశోద, జై శ్రీ, దీక్షిత, పంచ పూల, నాస్మిన్, సుందర్,సంగీత, అంజయ్య, కాంత లక్ష్మి గుడిసె నివాసులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరా లేక లోలం గ్రామంలో ఎండిపోతున్న వరి పంట



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) అక్టోబర్. 8** ఇందల్వాయి: మండలంలోని లోలం గ్రామంలో సరైన విద్యుత్ సరఫరా లేక రైతులు వేసినట్టే ఎండిపోతుందని దీనిపై దినేష్ మండిపడ్డారు రైతుల సమస్యలు పట్టించుకోకుండా కాలయాపన చేస్తుందని ఈ ప్రభుత్వాన్ని ఒకటే ప్రశ్నిస్తున్నానని ఆయన అన్నారు వెంటనే ప్రభుత్వం ఎండిపోయిన పొలాలను పరిశీలించి వారికి నష్టపరియం చెల్లించాలని ఆయన అన్నారు రైతులుతీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జిల్లా బీజేపీ అధ్యక్షుడు కులచారి దినేష్ కుమార్ అన్నారు. గురువారం గ్రామంలో పర్యటించిన ఆయన రైతులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ సమస్యపై ఏఈ, డీఈ అధికారులు పట్టించుకోకపోవడంతో రైతులు నష్టపోతున్నారని ఆరోపించారు. మరోవైపు యూరియా కొరత, రైతుబంధు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మరిచిపోయిందని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు కాలయాపన చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రైతుల సమస్యలను పట్టించుకోకుండా వ్యవహరిస్తోందని దినేష్ కుమార్ అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపోతున్న రైతులను ఆదుకోవాలని, లేకపోతే రైతులు రోడ్డెక్కే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి మండల అధ్యక్షులు జి శ్రీనివాస్. పి వాసు బిజెపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు

## జిల్లా బాలికల కబడ్డీ జట్టుకు క్రీడా దుస్తుల పంపిణీ




క్రీడాకారులను ప్రోత్సహించిన మాజీ సర్పంచ్ ఆలూరు మోహన్ రెడ్డి

**ముప్కాల్, ప్రజాజోతి అక్టోబర్ 8** ముప్కాల్ ఈ నెల 10 నుంచి 13వ తేదీ వరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న ఇంటర్ డిస్ట్రిక్ట్ కబడ్డీ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొనే జిల్లా జూనియర్ బాలికల కబడ్డీ జట్టును గురువారం సీనియర్ కబడ్డీ క్రీడాకారులు సందర్శించి అభినందించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు మాజీ సర్పంచ్ ఆలూరు మోహన్ రెడ్డి క్రీడా దుస్తులను అందజేశారు. క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయమని, పోటీల్లో ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సీనియర్ క్రీడాకారులు ఆకాంక్షించారు. అనంతరం సీనియర్ కబడ్డీ క్రీడాకారులు జక్క రాజేశ్వర్, ఆలూరు మోహన్ రెడ్డిలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఏలేటి రాజేశ్వర్, సీనియర్ కబడ్డీ క్రీడాకారులు జక్క రాజేశ్వర్, స్పోర్ట్స్ అకాడమీ సభ్యులు, బాల్కొండ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సీనియర్ జాతీయ కబడ్డీ క్రీడాకారులు బట్టు రాజేశ్వర్, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గంగాధర్ రెడ్డి, పీడీ రాజ్‌కుమార్, జాతీయ క్రీడాకారులు అశోక్, భూమారెడ్డి, టి. సాయన్న, గంగారం, ఎన్టీఆర్ ముత్యం, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## జస్విక్ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు బ్యాగుల పంపిణీ



**ముప్కాల్, ప్రజాజోతి అక్టోబర్ 8** ముప్కాల్ మండలంలోని కొత్తపల్లి ప్రీ ప్రైమరీ పాఠశాలలో తాత్కాలిక ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న స్వప్న కుమారుడు బోడ జస్విక్ పుట్టినరోజు సందర్భంగా పాఠశాల విద్యార్థులకు 13 బ్యాగులను పంపిణీ చేశారు. విద్యార్థుల పట్ల సేవాభావంతో పుట్టినరోజు వేడుకలను నిర్వహించి, వారికి ఉపయోగపడేలా బ్యాగులను అందజేయడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జస్విక్ కుటుంబ సభ్యులతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనికేశి రఘు, కె. శ్రీనివాస్, బోడ వికాస్, బోడ సాయన్న, కోట సాయన్న, ఉపాధ్యాయులు సాయిలు, ధనుంజయ్, సుజాత, స్వప్న, అరవింద్, ప్రీ ప్రైమరీ ఇన్‌స్పెక్టర్ కోట స్వప్న, రాజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## కాల బైరవస్వామి దుకాణ సముదాయాల టెండర్



– ఈవో ప్రభురాం చంద్రం గుప్తా

**కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి)** రామారెడ్ల మండల కేంద్రంలోని ఈసన్నపల్లి-రామారెడ్డి లో వెలసిన పవిత్రమైన పుణ్యక్షేత్రం శ్రీ కాలభైరవ స్వామి ఆలయ ప్రాంగణంలోని కిరాణా సముదాయాలు గురువారం కిరాణ, పూసవేర్లు, బక్ స్టాల్, టెంకాయ, కూల్ క్రింస్సు దుకాణము దేవస్థానము నందు బహిరంగ వేలము నిర్వహించడం జరిగింది. ఇందులో పతాదారులు (6) మంచి డిపాజిట్ చేయగా వేలంలో పోటాపోటీగా పాట పాడి దుకాణమును పూసల స్వరూప రామారెడ్డి వారు 8,15,000/- ఎనిమిది లక్షల పనిపెనువేల రూపాయలు ఒక్క సంవత్సరమునకు గాను వేలము పాట దక్షించ్చు కున్నారు. ఈ యొక్క వేలమునకు దేవాదాయ పరిశీలకులు సత్యనారాయణ, కార్య నిర్వహణాధికారి ప్రభురాం చందం గుప్తా, అనేసేషన్ రెనావేషన్ కమిటీ చైర్మన్ చింతల శంకర్, కమిటి సభ్యులు, ఇరు గ్రామాల సర్పంచ్ లు బండి ప్రవీన్, దోకి లచ్చయ్య,గ్రామ పెద్దలు, యువకులు, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, పూజారి శ్రీనివాస్ శర్మ, వంశీ శర్మ , సిబ్బంది నాగరాజు, భరత్, ప్రజలు భక్తులు ఆలయ సిబ్బంది పాల్గన్నారు.

## ఎస్జిఎఫ్ అండర్-17 రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు తుంపల్లి విద్యార్థులు ఎంపిక



**సిరికొండ, ప్రజా జ్యోతి** ఆర్మూర్ పట్టణంలో ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి హాకీ ఎంపిక పోటీలలో మండల పరిధిలోని తుంపల్లి గ్రామ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎస్జిఎఫ్ అండర్-17 రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు ఎంపికయ్యారని వ్యాయామ ఉపాధ్యాయులు (పీడీ) సడక్ నగేష్ తెలిపారు. ఈ పోటీలలో తుంపల్లి పాఠశాలకు చెందిన విద్యార్థులు బొల్లబోయిన జశ్వంత్, రామావత్ తరుణ్, లావడియా సింహాద్రి, మాలావత్ కిరణ్, బాదావత్ దినేష్, రామావత్ హర్షిత్ అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఈ రాష్ట్ర స్థాయి హాకీ పోటీలు ఈ నెల 12, 13, 14 తేదీలలో జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో జరగనున్నాయి. జిల్లా స్థాయిలో గెలుపొంది రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను సిరికొండ మండల విద్యాధికారి (ఎంఈఓ) పి. రాములు, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఏ. మనోహర్, ఉపాధ్యాయ బృందం, గ్రామ సర్పంచ్ రాజేందర్, ఉప సర్పంచ్ శ్రీకాంత్, ఏఏపీసీ చైర్మన్ లత తదితరులు ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీలలో కూడా విశేష ప్రతిభ చాటి పాఠశాలకు, గ్రామానికి, మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

## నీలా పాఠశాలను సందర్శించిన మండల విద్యాశాఖ అధికారి.



**రెంజల్, అక్టోబర్ 08(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండలంలోని నీలా గ్రామంలో గల జెడ్పిహెచ్ఎస్ పాఠశాలను గురువారం రోజున స్థానిక ఎంఈఓ కట్ట ఆంజనేయులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మొదట ఉపాధ్యాయుల హాజరు రిజిస్టార్ ను పరిశీలించి ప్రతి ఒక్క ఉపాధ్యాయులు ఉదయం ప్రార్థన కు తప్పకుండా హాజరు కావాలని అలాగే ప్రతి ఒక్కరు సమయపాలన పాటించాలని పాఠశాల సిబ్బందికి తెలియజేశారు. అనంతరం వంటశాల లోని వంట సామాగ్రిని పరిశీలించి నాణ్యమైన భోజనాన్ని మెనూ ప్రకారం పిల్లలకు అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో గెజిటెడ్ హెడ్ మాస్టర్ ఆదినారాయణ, పీడీ సాయిబాబా, తదితరులు పాల్గొన్నారు.

# ఎండిపోతున్న వరి పంటలను పరిశీలించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి) :** డిచ్‌పల్లి మండలంలోని మిట్టపల్లి, రాంపూర్, కమలాపూర్ గ్రామాల్లో ఎండిపోతున్న వరి పంటలను ఇందూరు బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి పరిశీలించారు. పంటల పరిస్థితిని రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దినేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 12 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయకుండా కాలయాపన చేస్తోందని ఆరోపించారు. విద్యుత్, సాగునీరు అందక పంటలు ఎండిపోతుండటంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ముఖ్యంగా నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ఇతర ప్రాంతాల్లో శంకుస్థాపన కార్యక్రమాలతో బిజీగా ఉంటున్నారని, రైతుల పంటలను పరిశీలించి వారి సమస్యలను తెలుసుకునేందుకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని దినేష్ కుమార్ విమర్శించారు. రూరల్ నియోజకవర్గంలోని రైతులకు సాగునీరు అందిస్తామని గతంలో హామీ ఇచ్చినప్పటికీ, ఇప్పటివరకు ఆ దిశగా స్పష్టమైన చర్యలు కనిపించడం లేదని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రస్తుతం చేతికొచ్చే దశలో ఉన్న పంటలను కాపాడేందుకు అవసరమైన విద్యుత్, సాగునీటి సౌకర్యాలను అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో ఈ ప్రాంతంలో కురిసిన రాళ్ల వర్షంతో నష్టపోయిన రైతులకు ఇప్పటివరకు నష్టపరిహారం అందలేదని దినేష్ కుమార్ పేర్కొన్నారు. ఇప్పుడు పంట చేతికొచ్చే సమయంలో విద్యుత్, సాగునీరు అందక పంటలు ఎండిపోతుండటంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే కళ్లుతెరిచి రైతులను ఆదుకోవాలని, పంట నష్టాన్ని అధికారులతో సమగ్రంగా అంచనా వేయించి నష్టపోయిన ప్రతి రైతుకు రూ. 1 లక్ష నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే రైతులకు 12 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని కోరారు. తక్షణమే విద్యుత్ సరఫరా సమస్యను పరిష్కరించకపోతే రైతులను పెద్ద ఎత్తున సమీకరించి కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని దినేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చంద్రకాంత్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు గంగారెడ్డి, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు జిల్లా వెల్మ గంగారెడ్డి, ఓంసింగ్, దేశపతి శీను, గణేష్, ప్రదీప్, మండల ప్రధాన కార్యదర్శి సురేష్, నవీన్, కమలాపూర్ సర్పంచ్ రత్నం తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ దృష్టి దినోత్సవం




**కరీంనగర్ :** సమాజంలోని నిరుపేద మరియు అణగారిన వర్గాలకు నాణ్యమైన కంటి సంరక్షణ సేవలను అందించాలనే తమ నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ, కరీంనగర్ లయన్స్ క్లబ్ వారు రేకుర్తిలోని డాక్టర్ భాస్కర్ మాడేకర్ ఛారిటబుల్ కంటి ఆసుపత్రిలో ప్రపంచ దృష్టి దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు మైదం శివకాంత్ పటేల్, కార్యదర్శి బట్టు వినోద్ పటేల్, మరియు కోశాధికారి మేతుకు కె. చైతన్య పాల్గొన్నారు. కంటి ఆసుపత్రి ఛైర్మన్ ప్రకాష్ హోల్లా, కోల అన్నారెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది చింతల ప్రభాకర్, రాజు పాల్గొని, నివారించదగిన దృష్టి నష్టాన్ని అరికట్టడానికి క్రమం తప్పని కంటి పరీక్షలు, కంటి వ్యాధులను ముందుగానే గుర్తించడం మరియు సకాలంలో చికిత్స తీసుకోవడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. డాక్టర్ భాస్కర్ మాడేకర్ ఛారిటబుల్ కంటి ఆసుపత్రి, కరీంనగర్ లయన్స్ క్లబ్ యొక్క ఒక శాశ్వత ప్రాజెక్ట్. ఇది ఏడాది పొడవునా నిరుపేద ప్రజలకు సేవ చేయడానికి అంకితమై ఉంది. ఈ ఆసుపత్రి, సమాజంలోని అర్హులైన సభ్యులకు కంటి పరీక్షలు మరియు చికిత్సతో సహా ఉచిత కంటి సంరక్షణ సేవలను అందిస్తుంది. క్లబ్ సభ్యులు వైద్యులు మరియు ఆసుపత్రి సిబ్బంది యొక్క అంకితభావంతో కూడిన సేవలను ప్రశంసించారు . మరియు కంటి సంరక్షణ సేవలను బలోపేతం చేయడానికి, ప్రజలలో కంటి ఆరోగ్యంపై మరింత అవగాహన కల్పించడానికి తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు.

# ఆలయ నిధులను ప్రభుత్వ నిధులుగా ప్రచారం చేయడం సరికాదు

## బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఖమ్మం వేంకటేశం




**కోహెడ :** దేవాలయాల అభివృద్ధి కోసం భక్తులు దాతలు సమకూర్చిన నిధులను రాష్ట్ర ప్రభుత్వ నిధులుగా ప్రచారం చేసుకోవడం కాంగ్రెస్ నాయకులకు సరికాదని బిజెపి సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఖమ్మం వేంకటేశం అన్నారు. కోహెడ మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ఆలయాల నిధులకు సంబంధించి ప్రజలకు వాస్తవాలను వెల్లడించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హుస్నాబాద్ నియోజకవర్గం లోని కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి ఆలయానికి రూ. 3.80 కోట్లు, పొట్లపల్లి శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయానికి రూ. 1.50 కోట్లు, హుస్నాబాద్ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానానికి రూ. 85 లక్షలు మంజూరయ్యాయంటూ జరుగుతున్న ప్రచారాన్ని ఖమ్మం వేంకటేశం తీవ్రంగా ఖండించారు. ఎండోమెంట్ శాఖ పరిధిలోని ఆయా దేవాలయాల బ్యాంకు ఖాతాల్లో ఉన్న ఫిక్స్‌డ్ డిపాజిట్లు ఇతర నిధులు ఆయా ఆలయాలకు చెందినవేనని ఆయన స్పష్టం చేశారు భక్తులు దాతలు ఎన్నో సంవత్సరాలుగా సమర్పించిన విరాళాలు, కానుకలతో సమకూరిన ఆలయ నిధులను రాష్ట్ర ప్రభుత్వ నిధులుగా చూపించడం వాస్తవాలను వక్రీకరించడమేనని అన్నారు. ఆలయాల ఖాతాల్లో ఉన్న నిధులను ఆలయాల అభివృద్ధి పనులకు వినియోగించేందుకు ప్రభుత్వం పరిపాలనా అనుమతులు ఇవ్వడం వేరు ఆ నిధులను ప్రభుత్వం మంజూరు చేసినట్లుగా ప్రచారం చేయడం వేరు అని ఆయన పేర్కొన్నారు. అనుమతులు ఇవ్వడాన్ని నిధుల మంజూరుగా చిత్రీకరించి రాజకీయ ప్రచారం చేసుకోవడం ప్రజలను తప్పుదోవ పట్టించే చర్య అని విమర్శించారు. ప్రజల భక్తి దాతల సేవాభావంతో ఏర్పడిన ఆలయ నిధులపై రాజకీయ స్వార్థం కోసం క్రెడిట్ తీసుకోవడం మానుకోవాలని కాంగ్రెస్ నాయకులకు ఆయన సూచించారు. ప్రభుత్వం నిజంగా తన ఖజానా నుంచి నిధులు కేటాయించి ఉంటే వాటి వివరాలు, జీఓలు, బడ్జెట్ కేటాయింపులు, నిధుల విడుదల వివరాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు. ఆలయాల బ్యాంకు ఖాతాల్లో ఎంత మొత్తంలో నిధులు ఉన్నాయి? ఆ నిధులు ఎక్కడి నుంచి సమకూరాయి? ప్రభుత్వం ఎంత మొత్తాన్ని తన బడ్జెట్ నుంచి కేటాయించింది? ప్రస్తుతం ఆలయాల నిధుల్లో నుంచి ఎంత మొత్తాన్ని అభివృద్ధి పనులకు వినియోగిస్తున్నారు? అనే అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం పూర్తి వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయాలని ఖమ్మం వేంకటేశం డిమాండ్ చేశారు. ఆలయాల సొమ్ము ఆలయాలదే.. భక్తుల విరాళాలు భక్తులవే వాటిని ప్రభుత్వ నిధులుగా చెప్పుకునే హక్కు ఎవరికీ లేదు వాస్తవాలను ప్రజల ముందుంచాలి అని ఆయన స్పష్టం చేశారు.

# కుట్రపూరితంగా తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు




రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్డీ మోహన్ రెడ్డి.

**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి) :** తనపై కుట్రపూరితంగానే బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ఆరోపణలు చేస్తున్నారని రైస్ మిల్లర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్డీమోహన్ రెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం జిల్లా కేంద్రంలోని రైస్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నేను ఎక్కడ కూడా లారీలను అడ్డుకోవడం లేదని, ఎప్పటికీ నేను రైతుల పక్షపాతినని స్పష్టం చేశారు. తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై జిల్లా కలెక్టర్,పోలీస్ కమిషనర్ నిజనిర్ధాణ కమిటీ ఏర్పాటు ఏర్పాటుచేసి నిజాలను నిగ్గు తేల్చాలని మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. దీంట్లో తనపై వస్తున్న ఆరోపణలు నిజమైతే శిరస్సు నరుక్కోవడానికైనా సిద్ధమేనని ఆయన అన్నారు. రైతులకు లాభం జరిగే విధంగా ఎవరైనా ధాన్యం కొనుగోలు చేయవచ్చని సూచించారు. అవినీతి అక్రమాలకు అలవాటుపడ్డ బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు కుట్రపూరితంగా తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, దీనిపై గాంధీ చౌక్ లో బహిరంగ చర్చకు సిద్ధమేనని సవాల్ విసిరారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఎప్పటికీ రైతుల వెన్నంటి ఉంటుందని, రైతులు లాభపడేందుకు తమ కృషి ఎల్లవేళలా ఉంటుందన్నారు. రైతులకు ఎక్కడ ధర ఉంటే అక్కడ అమ్ముకునే స్వేచ్ఛ ఉంటుందన్నారు. దీనిని అడ్డుకుంటున్నారనే ఆరోపణలు నిరాధారమైనవని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ నేతలకు తీహార్ జైలుకు వెళ్లడం అలవాటేనని, తనపై చేసిన తప్పుడు ఆరోపణల్లోనూ క్రిమినల్ కేసులు నమోదు చేసి మళ్లీ అదే జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున సమగ్ర విచారణ జరపాలని మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మోటూరి దయానంద్ గుప్తా, లాబిశెట్టి శ్రీనివాస్ తో పాటు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# జోష్ టీం- ద్వారా టీబి ముక్తభారత్



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి) :** టీబీ ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా యువతను టీబీ నిర్మూలన కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేసేందుకు చేపట్టిన "జోష్ టీం" వర్చువల్ లాంచింగ్ కార్యక్రమాన్ని గురువారం కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జె.పి.నడ్డా వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని నిజామాబాద్ ఐడీఓసీ కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా ఆరోగ్య శాఖ అధికారులు, ఎన్ టీఈపీ సిబ్బంది వీక్షించారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ రెవెన్యూ ఆఫీసర్ గీతా, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రాజశ్రీ, జిల్లా పరిషత్ సీఈవో సాయ గౌడ్, డిస్ట్రిక్ట్ టీబీ కంట్రోల్ ఆఫీసర్ డాక్టర్ దేవి నాగేశ్వరి, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ సుమంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. "జోష్ టీం" ద్వారా యువతలో టీబీపై అవగాహన పెంపొందించడం, టీబీ లక్షణాలపై ప్రజలకు అవగాహన కల్పించడం, టీబీ అనుమానితులను గుర్తించి పరీక్షలకు ప్రోత్సహించడం, చికిత్స పొందుతున్న టీబీ రోగులకు సహకారం అందించడం వంటి కార్యక్రమాలను చేపట్టనున్నారు. ముఖ్యంగా యువతను టీబీ నిర్మూలనలో క్రియాశీల భాగస్వాములుగా తీర్చిదిద్దడం ద్వారా ప్రజల్లో అవగాహనను మరింత విస్తృతం చేయడమే జోష్ టీం ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు. టీబీ నిర్మూలన లక్ష్యాన్ని సాధించేందుకు ఆరోగ్య శాఖతో పాటు వివిధ శాఖలు, యువత, ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఓ విశాల, రవి గౌడ్, వినోద్ , సిబ్బంది, ఆరోగ్య శాఖ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# చలాన్‌ఫైన్ తేడాలపై 16 మంది కోర్టు కానిస్టేబుల్స్‌కు మెమోలు, సస్పెండ్

## చలాన్లలో తేడాలపై సీపీ సీరియస్

**రామగుండం :** కోర్టు కానిస్టేబుల్స్‌కు సస్పెండ్, మెమోలు మంచిర్యాల జిల్లాకు చెందిన కొంతమంది కోర్టు కానిస్టేబుల్స్ పై జనవరి 2024 నుండి జూన్ 2026 వరకు పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో చలాన్,ఫైన్ విషయంలో ఆన్లైన్ ఆఫ్లైన్లో బారీ తేడాల నేపథ్యంలో రామగుండం సిపి 16 మంది కోర్టు కానిస్టేబుల్స్ కు కొందరి మెమో జారీ చెయ్యగా మరి కొందరిని సస్పెండ్ చేసినట్లు సమాచారం.

# డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం:

## మేయర్ కొలగాని శ్రీనివాస్

**కరీంనగర్ :** కరీంనగర్ నగర ప్రజలకు సమస్యగా మారిన డంపింగ్ యార్డు సమస్యకు త్వరలోనే శాశ్వత పరిష్కారం చూపుతామని మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు. గురువారం 52వ డివిజన్‌లో పర్యటించిన ఆయన, క్రిస్టియన్ కాలనీలో స్థానిక కార్పొరేటర్ సరిల్ల రాజకుమారి ప్రసాద్‌తో కలిసి రూ. 24 లక్షల ఎస్ యుడిఎనిధులతో చేపట్టనున్న ఎస్ డబ్ల్యూజి డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులకు భూమిపూజ చేశారు. డంపింగ్ యార్డు ప్రక్షాళనకు స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా రూ. 17 కోట్లు కేటాయించి, టెండర్ ప్రక్రియ పూర్తి చేసి ఈఎన్ సి అనుమతులు పొందినట్లు మేయర్ తెలిపారు. త్వరలో బయోమైనింగ్ పనులు ప్రారంభిస్తామని, యుసిఎఫ్ పథకం కింద మరో రూ. 80 కోట్ల ప్రతిపాదనలు పంపినట్లు పేర్కొన్నారు. 52వ డివిజన్ అభివృద్ధికి యుఐడిఎఫ్ కింద రూ. 1 కోటి కేటాయించినట్లు తెలిపారు. అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. నగరంలో బతుకమ్మ, దసరా, దేవీ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా దుర్గామాత మండప కర్ర పూజ

## ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన యాదగిరి సునీల్ రావు

**కరీంనగర్ :** కరీంనగర్ సిటీ కాశ్మీర్ గడ్డ ప్రాంతంలోని ఫండస్ స్కూల్ కూడలిలో గణేష్ యూత్ మాజీ కార్పొరేటర్ టి.శ్రీదేవి- చంద్రమౌళి ఆధ్వర్యంలో దేవి నవరాత్రోత్సవాల సందర్భంగా ప్రతిష్ఠించనున్న దుర్గామాత మండప నిర్మాణ పనులకు కర్ర పూజ ఘనంగా నిర్వహించారు.

# బిజినెస్

## అమెజాన్‌లో మళ్లీ లేఆఫ్స్.. వెయ్యి మంది తొలగింపు.. మొత్తం 30 వేల మందిని తొలగించే యోచన..!




ప్రముఖ ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్ మరోసారి భారీగా ఉద్యోగులను తొలగించింది. ఈసారి ప్రపంచవ్యాప్తంగా వెయ్యిమందికి పైగా ఉద్యోగులను తొలగించినట్లు ప్రకటించింది. భారత్ అమెరికా యూకే సహా పలు దేశాల్లోని రిటైల్ బృందాలపై ఈ లేఆఫ్స్ ప్రభావం పడింది. రానున్న రోజుల్లో దాదాపు 30 వేల మంది ఉద్యోగులను తొలగించాలనే విస్తృత ప్రణాళికలో భాగంగానే ఈ తాజా ఉద్యోగుల కోతలు ఉన్నాయని కంపెనీ వర్గాలు తెలిపాయి. ఈ-కామర్స్ వెబ్‌సైట్‌ను పర్యవేక్షించే 'స్టోర్స్' వ్యాపార విభాగానికి చెందిన ఉద్యోగులను తాజాగా తొలగించినట్లు రాయిటర్స్, బిజినెస్ ఇన్‌సైడర్ నివేదికలు పేర్కొన్నాయి. తమ ప్రాధాన్యతలను మెరుగ్గా చేరుకోవడానికి వీలుగా స్టోర్స్ బిజినెస్‌లో కొన్ని సర్దుబాట్లు చేశామని అమెజాన్ ప్రతినిధి ఒకరు రాయిటర్స్‌కు వివరించారు. అయితే ఎంతమందిని తొలగించారనే కచ్చితమైన సంఖ్యను కంపెనీ వెల్లడించలేదు. మరోవైపు కరోనా మహమ్మారి సమయంలో అవసరానికి మించి ఉద్యోగులను నియమించుకోవడమే ప్రస్తుత తొలగింపులకు కారణమని అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ అన్నారు. కరోనా సమయంలో ప్రజలు ఇళ్లకే పరిమితమై ఎక్కువగా ఆర్డర్లు చేశారని, అది తమకు చాలా ఒత్తిడితో కూడిన కాలమని, అందుకే అవసరానికి మించి ఉద్యోగులను తీసుకున్నామని 'ఫాక్స్ న్యూస్' కు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో బెజోస్ పేర్కొన్నారు. కాగా భారత్‌లో 'అమెజాన్ గ్రేట్ ఇండియన్' ఫెస్టివల్ సేల్.. ప్రపంచవ్యాప్తంగా 'ప్రైమ్ బిగ్ డీల్ డేస్' సేల్ ప్రారంభమైన తరుణంలోనే ఈ లేఆఫ్‌లు జరగడం గమనార్హం. మంగళవారం రోజున ఉద్యోగులకు ఈ-మెయిల్ ద్వారా వారిని ఉద్యోగం నుంచి తొలగిస్తున్నట్లు కంపెనీ ఉన్నతాధికారులు సమాచారం అందించారు. దాంతో ప్రభావిత ఉద్యోగులు కంపెనీ అంతర్గత స్లాక్ ఛానెల్‌లో సెవరెన్స్ ప్యాకేజీ, నోటీస్ పీరియడ్, ఇతర అవకాశాలపై చర్చించుకున్నట్లు సమాచారం. ఒకవైపు ఉద్యోగులను తొలగిస్తున్నప్పటికీ మరోవైపు అమెజాన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమవుతోంది.

## విమాన ప్రయాణికులకు షాక్.. ఫ్యూయల్ సర్‌ఛార్జీ పెంచేసిన ఎయిరిండియా

టాటా గ్రూప్‌నకు చెందిన ఎయిరిండియా ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ ప్రయాణికులకు షాకిచ్చాయి. దేశీయ, అంతర్జాతీయ విమాన సర్వీసులపై ఫ్యూయల్ సర్‌ఛార్జీలను పెంచేశాయి. పెరిగిన ధరలు అక్టోబర్ 9 నుంచే అమల్లోకి రానున్నాయి. ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ ధరలు పెరిగిన నేపథ్యంలో ఎయిరిండియా ఈ నిర్ణయం తీసుకుంది. మరో విమానయాన సంస్థ ఇండిగో సర్‌ఛార్జీలను పెంచిన కొద్దిరోజులకే ఎయిరిండియా, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ నుంచి ఈ ప్రకటన రావడం గమనార్హం. ఏటీఎఫ్ ధరల పెరుగుదలతో నిర్వహణ వ్యయం భారీగా పెరిగిందని ఎయిరిండియా ఓ ప్రకటనలో తెలిపింది. దూరాన్ని బట్టి దేశీయ విమానాలకు ఫ్యూయల్ సర్‌ఛార్జీ రూ.400 నుంచి రూ.1200 మేర పెంచుతున్నట్లు తెలిపింది. అంతర్జాతీయ విమాన సర్వీసులకు 55 డాలర్ల నుంచి 215 డాలర్ల మేర పెంచుతున్నట్లు ప్రకటించింది. ఇండిగో సంస్థ దూరాన్ని బట్టి దేశీయ విమానాలకు రూ.100 నుంచి రూ.350 మేర సర్‌ఛార్జీ భారాన్ని మోపింది. ఆకాశ ఎయిర్ కూడా: మరో ప్రైవేటు విమానయాన సంస్థ ఆకాశ ఎయిర్.. దేశీయ విమాన సర్వీసులకు ఫ్యూయల్ సర్‌ఛార్జీ విధానాన్ని తిరిగి తీసుకొచ్చింది. అంతర్జాతీయ విమాన సర్వీసులపై ప్రస్తుతం విధిస్తున్న సర్‌ఛార్జీని మరింత పెంచింది.

## యూపీఐ లావాదేవీలపై ఛార్జెస్ జనవరి నుంచి?.. త్వరలో అధికారికంగా స్పష్టతవచ్చే అవకాశం

యూపీఐ ద్వారా జరిగే రూ.2000పైన లావాదేవీలపై ప్రతిపాదించిన ఛార్జీల అమలును కొన్ని నెలలపాటు వాయిదా వేయాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు సమాచారం. ఇప్పుడు పండగల సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలుస్తున్నది. దీనిపై త్వరలోనే అధికారికంగా స్పష్టతవచ్చే అవకాశం ఉన్నది. రూ.2,000 కంటే ఎక్కువ విలువైన మర్చంట్ యూపీఐ లావాదేవీలపై 0.4 శాతం ఛార్జీలను అక్టోబర్ 15 నుంచి అమలు చేయాలని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రతిపాదించింది. అయితే ఈ గడువును వచ్చే ఏడాది జనవరి వరకు పొడిగించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్నది. ఈ నిర్ణయంవల్ల పేమెంట్ కంపెనీలు తమ సాంకేతిక వ్యవస్థలను ఆధునికీకరించుకోవడానికి సమయం దొరుకుంది. అదేవిధంగా పండగల సీజన్‌లో వ్యాపారులపై అదనపు ఛార్జీల భారం పడకుండా ఉంటుంది. కాగా ఆరేళ్లకుపైగా ఎలాంటి రుసుము లేకుండా కొనసాగుతున్న యూపీఐ చెల్లింపులపై ఈ ఛార్జీలను ప్రభుత్వం ప్రతిపాదించింది. అయితే ఇది వినియోగ దారులకు ప్రత్యక్షంగా వర్తించదు. ఇది వ్యాపారులవైపు నుంచి చెల్లించాల్సిన ఇంటర్‌ఛేంజ్ రుసుము. ప్రస్తుతం దేశంలో 50 కోట్లకుపైగా యూపీఐ వినియోగదారులు ఉన్నారు. ఆగస్టు 2026 లోనే యూపీఐ ద్వారా రూ.29.82 లక్షల కోట్ల విలువైన 2,451 కోట్ల లావాదేవీలు జరిగాయంటే దీని



ప్రాధాన్యం అర్థం చేసుకోవచ్చు. అక్టోబర్ 15 నుంచి ఛార్జీల అమలు మొదలుపెడితే అది దసరా, దీపావళి వంటి పండగల వేళ వినియోగదారుల కొనుగోళ్లపై ప్రభావం చూపే ప్రమాదం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఈ కీలక సమయంలో రిటైల్ చెల్లింపులకు అంతరాయం కలుగకుండా చూడాలనేది ప్రధాన ఉద్దేశం. అదే సమయంలో ఈ అదనపు గడువులో పేమెంట్ కంపెనీలు తమ సాంకేతిక వ్యవస్థలను మెరుగుపరుచుకోవడానికి, ఛార్జీల భారాన్ని వినియోగదారులపై పడకుండా ఎలా సర్దుబాటు చేయాలో ప్రణాళిక రచించుకోవడానికి సమయం లభించనుంది.

## స్టాక్ మార్కెట్ భారీ పతనం.. ఒక్క రోజే రూ.11 లక్షల కోట్ల సంపద ఆవిరి

భారత్ స్టాక్ మార్కెట్ గురువారం భారీగా పతనమైంది. బీఎస్ఈ సెన్సెక్స్ 1,000 పాయింట్లకుపైగా నష్టపోగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 371 పాయింట్లు నష్టపోయింది. దీంతో ఇన్వెస్టర్లు ఈ ఒక్కరోజే దాదాపు రూ.11 లక్షల కోట్ల వరకు పోగొట్టుకున్నారు. ఆర్బీఐ రెపో రేట్ పెంపు, రూపాయి బలహీన పడటం, క్రూడాయిల్ ధర పెరగడం వంటివన్నీ మార్కెట్‌పై ప్రతికూల ప్రభావం చూపాయి. ట్రేడింగ్ ఉదయం స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. బీఎస్ఈ సెన్సెక్స్ 72,668.00 పాయింట్ల వద్ద స్వల్ప లాభంతో ప్రారంభమైంది. తర్వాత 71,327.75 పాయింట్ల కనిష్టాన్ని తాకింది. చివరకు 1,045.46 పాయింట్ల నష్టంతో 71,593.24 వద్ద ముగిసింది. 1.44 శాతం నష్టపోయింది. అలాగే, ఎన్ఎస్ఈ నిఫ్టీ కూడా 371.25 పాయింట్ల (1.64 శాతం) నష్టంతో 22,231.80 వద్ద ముగిసింది. ఈ భారీ నష్టం కారణంగా బీఎస్ఈలో నమోదైన కంపెనీలు రూ.11.37 లక్షల కోట్లు కోల్పోయాయి. ఇంతకుముందు రోజు మొత్తం మార్కెట్ విలువ రూ.4,72,35,273.39 కోట్లుగా ఉండగా, ఈ రోజు అది రూ.4,60,97,838.63 కోట్లకు తగ్గింది. మరోవైపు అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధర పెరిగింది. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 4.25 శాతం పెరిగి, 104.46 డాలర్లకు చేరింది. అంతర్జాతీయ మార్కెట్లో రూపాయి విలువ పడిపోయింది. డాలర్‌తో రూపాయి మారక విలువ 96.78కి చేరింది. గత మే నెలలో అత్యంత కనిష్ట స్థాయి 96.69. గురువారం దీనికి దగ్గరగా రూపాయి విలువ పడిపోయింది. మరోవైపు యూపీఐ లావాదేవీలపై ఎండీఆర్ ఛార్జీల పెంపును కేంద్రం



వాయిదా వేసినట్లు తెలుస్తోంది. ఈ నెలలో అమలు కావాల్సిన ఛార్జీలు వచ్చే జనవరి వరకు వాయిదా వేసినట్లు తెలుస్తోంది.

# ఐపీఎల్‌తో మరోసారి పోటీపడనున్న పాకిస్తాన్ సూపర్ లీగ్

పాకిస్తాన్ సూపర్ లీగ్ మరోసారి ఇండియన్ ప్రీమియర్ లీగ్‌తో పోటీపడనుంది. ఐపీఎల్ జరిగే సమయంలోనే మరోసారి పీఎస్ఎల్‌ను ప్లాన్ చేశారు పాకిస్తాన్ క్రికెట్ బోర్డు అధికారులు. గతేడాది కూడా ఇలాంటి పరిస్థితే ఏర్పడింది. దీంతో కొంతమంది విదేశీ ఆటగాళ్లు పీఎస్ఎల్ ఒప్పందాల నుంచి తప్పుకుని ఐపీఎల్‌లో చేరారు. ఈ చేదు అనుభవం చవిచూశాక కూడా పీఎస్ఎల్ ఐపీఎల్‌తో ఢీకొట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేసింది. పీఎస్ఎల్ 2027 సీజన్‌కు సంబంధించిన తేదీలను లీగ్ నిర్వాహకులు ఇవాళ ప్రకటించారు. ఈ టోర్నీలో వచ్చే ఏడాది మార్చి 18 నుంచి మే 2 వరకు జరుగనుంది. మరోవైపు ఐపీఎల్ 2027 సీజన్‌కు సంబంధించి తేదీలు ఖరారు కానప్పటికీ.. ఇంచుమించు పీఎస్ఎల్ జరిగే సమయంలోనే ఐపీఎల్ కూడా జరుగుతుంది. ప్రస్తుతమున్న సమాచారం? ప్రకారం ఐపీఎల్ 2027 మార్చి మధ్యలో మొదలవుతుంది. ఐపీఎల్, పీఎస్ఎల్ మరోసారి క్లాష్ కానున్న నేపథ్యంలో మరోసారి విదేశీ ఆటగాళ్ల కోసం రెండు లీగ్‌ల మధ్య పోటీ తప్పకపోవచ్చు. గత సీజన్‌లో క్వెట్టా గ్లాడియేటర్స్‌కు డైరెక్ట్ సైనింగ్‌గా ఎంపికైన స్పెన్సర్ జాన్సన్.. వ్యక్తిగత కారణాలు సాకుగా చూపి పీఎస్ఎల్ నుంచి వైదొలిగి చెన్నై సూపర్ కింగ్స్‌లో చేరాడు. శ్రీలంక ఆటగాడు దసున్ షనక లాహోర్ ఖలందర్స్ డీల్‌ను



కాదనుకొని రాజస్తాన్ రాయల్స్‌లో చేరాడు. బ్లెస్సింగ్ ముజారబాని ఇస్లామాబాద్ యునైటెడ్‌తో ఒప్పందం రద్దు చేసుకొని కోల్‌కతా నైట్ రైడర్స్‌లో చేరాడు. దీంతో ముజారబానిపై రూ.రెండేళ్ల నిషేధం విధించింది.

## విండీస్‌తో రెండో టీ20కి ముందు వైభవ్ విధ్వంసం

విండీస్‌తో రేపు జరుగబోయే రెండో టీ20కి ముందు టీమిండియా యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ జట్టు మేనేజ్‌మెంట్‌కు స్ట్రాంగ్ మెసేజ్ పంపాడు. నెట్స్‌లో అతడు భారీ షాట్లతో విరుచుకుపడ్డాడు. అలవోకగా బౌండరీలు, సిక్సర్లు బాదాడు. జట్టు సమీకరణల వల్ల వైభవ్‌కు అవకాశాలు రాని విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వైభవ్ తనలోని విధ్వంసకర కోణాన్ని మేనేజ్‌మెంట్‌కు మరోసారి గుర్తు చేశాడు. నెట్స్‌లో పాకెట్ డైనమైట్ ఇషాన్ కిషన్ కూడా చెలరేగిపోయాడు. వైభవ్‌తో పోటీపడి మరీ షాట్లు ఆడాడు. వీరిద్దరి బ్యాటింగ్ విన్యాసాలు చూసి పోలీసులు, ప్రేక్షకులు, మీడియా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. కాగా, రెండో టీ20 రాంచీ వేదికగా జరుగనుంది. ఇది ఇషాన్ కిషన్‌కు సొంత మైదానం. రేపటి మ్యాచ్‌లో ఇషాన్ ప్రదర్శన కోసం? స్థానికులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇదిలా ఉంటే, రేపటి మ్యాచ్‌లో భారత్ ఎలాంటి మార్పులు లేకుండా బరిలోకి దిగవచ్చు. ఇదే జరిగితే వైభవ్ సూర్యవంశీకి మరోసారి నిరాశ తప్పదు. మేనేజ్‌మెంట్ సంజూ శాంసన్‌పై విశ్వాసాన్ని కొనసాగించినంత కాలం వైభవ్‌ది ఇదే పరిస్థితి. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 1-0 ఆధిక్యంలో కొనసాగుతుంది.



లక్నో వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌లో భారత్ ఘన విజయం సాధించింది. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ కెరీర్‌లో తొలి టీ20 శతకంతో భారత్‌ను విజయతీరాలకు చేర్చాడు.

# స్పోర్ట్స్

## నా ఇంటర్వ్యూకు గంగూలీ హాజరు కాకపోవడం తీవ్రంగా బాధించింది



ఇంటర్నెట్ డెస్క్: తనను భారత క్రికెట్ జట్టుకు డైరక్టర్‌గా తప్పించడం సరిగా అనిపించలేదని రవిశాస్త్రి తెలిపారు. 2016లో తనను కాదని అనిల్ కుంబ్లేను ప్రధాన కోచ్‌గా నియమించారని.. తన ఇంటర్వ్యూకు గంగూలీ హాజరు కాకపోవడం మరింత బాధించిందని గుర్తు చేసుకున్నారు. 2014లో టీమ్‌ఇండియాకు రవిశాస్త్రి డైరక్టర్ ఆఫ్ క్రికెట్ పదవిలో ఉన్నారు. రెండేళ్ల తర్వాత ఆ పదవిని బీసీసీఐ తీసేసింది. ప్రధాన కోచ్ పదవికి దరఖాస్తు చేయాలని రవిశాస్త్రకి సూచించింది. సౌరభ్ గంగూలీ, సచిన్ తెందుల్కర్, వీవీఎస్ లక్ష్మణ్‌తో కూడిన క్రికెట్ సలహా మండలి చివరి క్షణంలో రవిశాస్త్రిని కాదని కుంబ్లేను ఎంపిక చేసింది. "నేను డైరక్టర్‌గా ఉన్నా. రెండేళ్ల తర్వాత బోర్డు సభ్యులు వచ్చి ఆ పదవిని రద్దుచేస్తున్నాం.. హెడ్ కోచ్ పదవికి దరఖాస్తు చేయమని చెప్పింది. నన్ను బయటకు పంపించేందుకు మరో కారణం ఉందని అనిపించింది. ఆ నిర్ణయం నన్ను చాలా బాధించింది. జట్టు కోసం నా శాయశక్తులా కృషి చేశా. నన్ను ఇంటర్వ్యూ చేసేందుకూ గంగూలీ (ాశీబత్మీుజ +ఖఅస్త్రబశ్రీఎ) గైర్హాజరు కావడం మరింత బాధపెట్టింది" అని రవిశాస్త్రి తెలిపారు.

**మళ్లీ వచ్చేశా..**

"నా వ్యాఖ్యాత పాత్రను పోషించేందుకు వెళ్లిపోయా. ఆటతోనే మమేకమై ఉన్నా. దాదాపు ఏడాదిన్నరపాటు మంచి అనుభవం సంపాదించా. ఎన్నో పాఠాలను నేర్చుకున్నా. ప్రధాన కోచ్‌గా భారత డ్రెస్సింగ్ రూమ్‌లోకి వచ్చా. ఆటగాళ్లు ఎలా ఆలోచిస్తున్నారనేది అర్థం చేసుకున్నా. జీవితంలో ఇలాంటి ఒడుదొడుకులు సహజమే. వాటన్నింటినీ ఎదుర్కొని ముందుకు సాగా. అవకాశం అందిపుచ్చుకున్నా" అని రవిశాస్త్రి తెలిపారు. కెప్టెన్ విరాట్ కోహ్లీ - రవిశాస్త్రి ద్వయం హయాంలో భారత్ (ఏఃఎ ×అఽఖ) విదేశాల్లో అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్న సంగతి తెలిసిందే.



# స్పిరిట్‌లో ప్రభాస్ డబుల్ లుక్.. సెకండాఫ్‌లో ఊహించని అవతారం?

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ఆయన నటిస్తున్న అత్యంత ఆసక్తికరమైన ప్రాజెక్టుల్లో 'స్పిరిట్' ఒకటి. 'అర్జున్ రెడ్డి', 'యానిమల్' చిత్రాలతో తనదైన మేకింగ్ శైలిని చూపించిన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ప్రభాస్, సందీప్ రెడ్డి వంగా తొలిసారి కలిసి పనిచేస్తుండటంతో ఈ చిత్రంపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే 'స్పిరిట్' గురించి వస్తున్న వార్తలు సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతున్నాయి. తాజాగా ఈ చిత్రంలో ప్రభాస్ పాత్రకు సంబంధించి ఓ ఆసక్తికరమైన సమాచారం ప్రచారంలోకి వచ్చింది. ఈ సినిమాలో ప్రభాస్ గతంలో ఎన్నడూ కనిపించని విధంగా రెండు భిన్నమైన లుక్స్‌లో కనిపించనున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ప్రచారంలో ఉన్న సమాచారం ప్రకారం.. 'స్పిరిట్'లో ప్రభాస్ పోలీస్ అధికారి పాత్రలో కనిపించనున్నారు. ఈ పాత్రకు తగ్గట్టుగా ఒక ప్రత్యేకమైన లుక్‌లో ఆయన కనిపిస్తారని తెలుస్తోంది. అయితే సినిమా ద్వితీయార్థంలో ప్రభాస్ మరో భిన్నమైన అవతారంలో కనిపిస్తారనే ప్రచారం ఇప్పుడు ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ రెండు లుక్స్ మధ్య వ్యత్యాసం ఎలా ఉండబోతోంది? కథలో వచ్చే మలుపులకు ప్రభాస్ పాత్ర ఎలా అనుసంధానమై ఉంటుంది? అనే విషయాలపై అభిమానులు చర్చించుకుంటున్నారు. అయితే ఈ వివరాలపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. 'స్పిరిట్'లో మాఫియా నేపథ్యానికి కూడా ప్రాధాన్యత ఉండనున్నట్లు కథనాలు వెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభాస్ పాత్రలో వచ్చే మార్పులు కథను ఏ మలుపు తిప్పుతాయన్నది ఆసక్తికరంగా మారింది. పోలీస్ అధికారిగా ఆయన కనిపించే విధానం ఒకవైపు ఉంటే, ద్వితీయార్థంలో మరో కోణంలో కనిపించడం సినిమాకు కీలక ఆకర్షణగా నిలవవచ్చని అభిమానులు భావిస్తున్నారు. అయితే కథ, పాత్రల స్వరూపం, ప్రభాస్ లుక్స్‌కు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా అధికారికంగా వెల్లడికాలేదు. ప్రస్తుతం ప్రచారంలో ఉన్న సమాచారం నిజమైతే.. ప్రభాస్‌ను సరికొత్తగా చూపించేందుకు సందీప్ రెడ్డి వంగా ప్రత్యేకంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు భావించవచ్చు. ప్రభాస్‌కు ఉన్న పాన్ ఇండియా క్రేజ్, సందీప్ రెడ్డి వంగా సినిమాల్లో కనిపించే తీవ్రత, విభిన్నమైన పాత్రల రూపకల్పన ఈ ప్రాజెక్టుపై అంచనాలను పెంచుతున్నాయి. దర్శకుడి గత చిత్రాలు ప్రేక్షకుల్లో సృష్టించిన ప్రభావం నేపథ్యంలో 'స్పిరిట్' ఎలా ఉండబోతోందనే ఆసక్తి నెలకొంది.




# దండోరా దర్శకుడితో నితిన్ 'అలియాస్ రుక్మిణి'.. విడుదల తేదీపై కీలక అప్‌డేట్!

టాలీవుడ్ నేచురల్ స్టార్ నాని వరుస సినిమాలతో దూసుకుపోతున్నారు. ఒకవైపు హీరోగా 'ది ప్యారడైజ్' చిత్రంతో బ్లాక్ బస్టర్ అందుకొని మరోవైపు నిర్మాతగా వైవిధ్యమైన ప్రాజెక్ట్‌లను ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు. ఈ క్రమంలోనే యంగ్ హీరో నితిన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా రొమాంటిక్ డ్రామా 'అలియాస్ రుక్మిణి' చిత్రానికి ఆయన నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. 'దండోరా' చిత్రంతో దర్శకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న మురళి కాంత్ దేవోత్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండటంతో, టాలీవుడ్ వర్గాల్లో ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇదిలా ఉంటే, ఈ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌కు సంబంధించి చిత్ర యూనిట్ తాజాగా ఓ క్రేజీ అప్‌డేట్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సినిమా విడుదలకు సంబంధించిన ముఖ్యమైన అప్‌డేట్‌ను రేపు ఉదయం సరిగ్గా 10:08 గంటలకు అధికారికంగా ప్రకటించనున్నట్లు మేకర్స్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రపు గ్లింప్స్ సినిమాపై మంచి బజ్‌ను క్రియేట్ చేయగా, ఇప్పుడు రాబోయే రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మరోవైపు, ఈ చిత్రంలో నితిన్ సరసన నటిస్తున్న హీరోయిన్ ఎవరనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. త్వరలోనే దీనిపై కూడా చిత్ర బృందం నుంచి క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమాకు టాలెంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్ విజయ్ బుల్గానిన్ సంగీతం అందిస్తున్నారు. 'యూనిసానిమస్ ప్రొడక్షన్స్' పతాకంపై అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మితమవుతున్న ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సంచలనాలు సృష్టిస్తుందో వేచి చూడాలి.



# గ్లామర్‌కే పరిమితం కావాలనుకోవడం లేదు.. ఇకపై అలాంటి పాత్రలే చేస్తా

బాలీవుడ్‌లో తన గ్లామర్‌తో పాటు నటనతోనూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న అందాల భామ దిశా పటాని ఇప్పుడు తన కెరీర్ విషయంలో కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు ఎక్కువగా గ్లామర్‌కు ప్రాధాన్యం ఉన్న పాత్రల్లో కనిపించిన ఈ ముద్దుగుమ్మ.. ఇకపై వైవిధ్యమైన, బలమైన పాత్రలతో ప్రేక్షకులను అలరించాలని కోరుకుంటోంది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన సినీ ప్రయాణం, ఇప్పటివరకు నేర్చుకున్న విషయాలు, భవిష్యత్తులో ఎలాంటి పాత్రలు చేయాలనుకుంటోందనే అంశాలపై దిశా ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. దిశా పటాని తొలిసారిగా 'ఎంఎస్ ధోనీ: ది అన్‌టోల్డ్ స్టోరీ' సినిమాతో ప్రేక్షకులకు పరిచయమైంది. భారత క్రికెట్ దిగ్గజం మహేంద్ర సింగ్ ధోనీ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రంలో ఆమె నటనకు మంచి గుర్తింపు లభించింది. ఆ సినిమా విడుదలై పదేళ్లు పూర్తవుతున్న సందర్భంగా తన ప్రయాణాన్ని గుర్తు చేసుకుంది. ఈ పదేళ్లలో నటిగా ఎన్నో విషయాలు నేర్చుకున్నానని దిశా తెలిపింది. విభిన్నమైన అనుభవాలు తనను మరింత పరిణతి చెందిన నటిగా తీర్చిదిద్దాయని చెప్పింది. ఇప్పటివరకు తాను ఎక్కువగా గ్లామర్‌కు ప్రాధాన్యమున్న సినిమాల్లో నటించినప్పటికీ, ఇకపై తన కెరీర్‌లో కొత్త ప్రయోగాలు చేయాలనుకుంటున్నట్లు వెల్లడించింది. సినిమా పరిశ్రమలో గ్లామర్‌తో గుర్తింపు తెచ్చుకోవడం ఒక ఎత్తయితే, నటిగా విభిన్నమైన పాత్రలతో ప్రేక్షకుల మనసుల్లో స్థానం సంపాదించడం మరో ఎత్తు. ఈ విషయాన్ని దిశా పటాని కూడా గుర్తించినట్లు ఆమె వ్యాఖ్యలను బట్టి అర్థమవుతోంది. ఇకపై ఒకే తరహా పాత్రలకు పరిమితం కాకుండా, తనలోని నటనా ప్రతిభను బయటపెట్టే అవకాశాల కోసం ఎదురుచూస్తున్నట్లు చెప్పింది. కేవలం తెరపై అందంగా కనిపించడమే కాకుండా, కథలో కీలక పాత్ర పోషించే క్యారెక్టర్లు చేయాలని ఉందని దిశా తెలిపింది. ప్రేక్షకులు తన పాత్రతో భావోద్వేగపరంగా అనుసంధానమయ్యేలా ఉండాలని, కథను ముందుకు తీసుకెళ్లడంలో ఆ పాత్రకు ప్రాధాన్యం ఉండాలని కోరుకుంటున్నట్లు వెల్లడించింది. ప్రస్తుతం దిశా పటాని 'హోలీగార్డ్స్ సాగా: ది పోర్టల్ ఆఫ్ ఫోర్స్' అనే హాలీవుడ్ చిత్రంలో నటిస్తున్నట్లు సమాచారం. భారతీయ సినిమాలతో పాటు అంతర్జాతీయ ప్రాజెక్టుల్లోనూ అవకాశాలను అందిపుచ్చుకుంటున్న ఆమెకు ఈ చిత్రం కెరీర్‌లో మరో కీలక అడుగు కానుంది.



# 'పని కట్టుకుని మరి చేస్తున్నారు.. ఎందుకు ఇలాంటి పనులు'

టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ సంచలన కామెంట్స్ చేశారు. సోషల్ మీడియాలో తనపై, భార్య రష్మికపై వస్తున్న ట్రోల్స్, నెగిటివిటీపై సీరియస్‌గా స్పందించారు. రణబాలి ట్రైలర్ ఈవెంట్‌కు హాజరైన విజయ్.. విమర్శలపై స్ట్రాంగ్ కౌంటరిచ్చారు. నా సెల్ఫ్ కాన్ఫిడెన్స్ వాళ్లకు బలుపులా అనిపిస్తే నేను తగ్గాలా? ఎవరికోసం నేను మారబోనంటూ వ్యాఖ్యానించారు. సోషల్ మీడియాలో వచ్చే ట్రోల్స్‌లో 90 శాతం కావాలని ఒక గ్రూప్ క్రియేట్ చేస్తున్నవేనని విజయ్ దేవరకొండ ఆరోపించారు. ఒక 50 మంది కూర్చుని ఒక్కొక్కరు 20 నుంచి 1000 అకౌంట్స్ క్రియేట్ చేసి కావాలని నెగిటివిటీని సృష్టిస్తున్నారని విజయ్ విమర్శించారు. రణబాలి సినిమా ట్రైలర్ రాకముందే ఇది బ్రిటీశ్ సినిమా అంటూ కొన్ని వర్గాలు కావాలని వ్యతిరేక ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. ఎవరినైనా కలవకుండానే, వ్యక్తిగతంగా తెలియకుండానే ఇలా బలమైన అభిప్రాయాలను క్రియేట్ చేయడం వెనుక ఒక పెద్ద మెషినరీ పనిచేస్తోందని సంచలన ఆరోపణలు చేశారు. తెలుగు సినిమా అయిన రణబాలి కాకుండా మనం జైలర్-2కు పోదాం అని సడెన్‌గా 50 అకౌంట్స్ నుంచి ఒకే రీల్ షేర్ అవుతుందన్నారు. అందరూ ఒకే అభిప్రాయాన్ని రీల్‌గా షేర్ చేస్తున్నారంటే ఎవరో కూర్చొని డబ్బులు పెట్టి మరీ చేయిస్తున్నారని అర్థం.. వ్యవస్థ అలా తయారైంది. దీన్ని మనం ఆపలేమన్నారు. విజయ్ దేవరకొండ మాట్లాడుతూ..' ఇప్పుడు డబ్బులు ఇచ్చి చేయిస్తున్న వాడు రేపు ఏఐతో కూడా అదే పని చేయిస్తారు. అప్పుడు ఈ పనిచేసే వాళ్లు ఏం చేస్తారు? సినిమాను ప్రచారం చేయడానికి నేను సపోర్ట్ చేస్తా. ఎవరో ఒకరు బాగుపడతారు. అదే టూల్‌ను ఒకరిని కిందకు లాగడానికి ఉపయోగిస్తే ఎందుకురా ఈ పనులు అనిపిస్తుంది. ఇలా ఇండస్ట్రీలో ఏం జరుగుతుందో తెలుసుకోవడానికి నాకు ఏడేళ్లు పట్టింది. నేను ఖాళీ చేతులతో వచ్చి, నాకు నచ్చిన సినిమాలు చేసుకుంటూ వచ్చా. ఏడేళ్ల నుంచి అర్థం కాలేదు. గత ఏడాది ఈ విషయంలో క్లారిటీ వచ్చింది. నాకు ఏం జరుగుతుందో అర్థమైంది' అనిఅన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967